
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 21 ఏప్రిల్ 2025    15 పేజీలు


# కనిపించని కల్లాలు...
# రోడ్లపైనే వడ్లు ఆరబోత





సూర్య గంభీరావుపేట

- ప్రమాదకరంగా రహదారులపై ధాన్యం కుప్పలు
- ఇబ్బందిగా మారిన రోడ్డు మార్గాలు
- రోడ్లపై ప్రయాణం చేయాలంటే జంకుతున్న వాహనదారులు
- ధాన్యం కుప్పలు ఢీకొని తరచూ ప్రమాదాలు
- రైతులకు సూచనలు ఇవ్వాలంటున్న వాహానాదారులు 2లో

## అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే....
# ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలా?

- వక్ఫ్ బిల్లు వ్యతిరేక పేరుతో బహిరంగ సభలతో రాజకీయాలా?
- విష సర్పాల కంటే డేంజర్ మజ్లిస్ పార్టీ
- ముస్లింలకు ద్రోహం చేస్తున్న పార్టీ ఎంఐఎం
- కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

సూర్య పెద్దపల్లి ప్రతినిధి

అకాల వర్షాలు, వడగండ్ల వానతో వేలాది ఎకరాల్లో పంట దెబ్బతిని రైతులంతా అల్లాడుతుంటే వాళ్లను ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడమేంటని కేంద్ర హెూ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రశ్నించారు. రైతులను ఆదుకోవాలని కనీసం మంత్రులకైనా ఆదేశాలివ్వాలని కోరారు. పెద్దపల్లి పట్టణంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షులు సంజీవరెడ్డి, స్థానిక నేతలతో కలిసి మాట్లాడుతూ కాంగ్రెస్, మజ్లిస్ పార్టీల తీరుపై తీవ్రస్థాయిలో (మిగతా 2లో)



## మతాల మధ్య చిచ్చు పెడుతూ
# రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి బిజెపి కుట్ర

- మావోయిస్టులను చంపమని రాజ్యాంగంలో ఏమైనా పొందుపరిచారా ?
- అమిత్ షాకీ అధికారం ఎవరిచ్చారు 2లో
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు


సూర్య కరీంనగర్ ప్రతినిధి



# కలెక్టర్ ఆర్డర్ బేఖాతర్ ! 8లో

సూర్య - పెద్దపల్లి రూరల్

- సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం కలెక్టరేట్ దగ్గరకు మార్చాలని జారీ
- వారికి అనుకూలంగా కూనారం రోడ్డు వద్దకు మార్చేందుకు సన్నాహాలు



# కనిపించని కల్లాలు.. రోడ్లపైనే వడ్లు ఆరబోత..!

**సూర్య, గంభీరావుపేట**

పంట చేతికొచ్చిన ధాన్యం ఆరబెట్టేందుకు కల్లాలు లేకపోవడంతో రైతులు విస్తారంగా రోడ్లపై దాన్యం ఆరబోస్తున్నారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురై తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో రోడ్లపై దాన్యం ఆరబోస్తుండటంతో నిత్యం ఏదో ఒకచోట వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. గతంలో ధాన్యం కుప్పల వలన ప్రమాదాలు జరిగి ప్రాణాలు పోయిన సంఘటనలు ఉన్నాయి. రోడ్లపై దాన్యం ఆరబోయడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కాపాడుకోవడం కొరకు రోడ్లపై దాన్యం పోయడమే కాకుండా దాన్యం కుప్పల చుట్టూ పెద్దపెద్ద బండరాళ్లను పెట్టడంతో రాత్రి వేళల్లో ఆ ధాన్యంపై నల్లటి పరదాలు కప్పడంతో రాత్రి వేళల్లో వాటిని గమనించకుండా వాహనదారులు నేరుగా వెళ్లి వాటిని ఢీ కొట్టి ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు కల్లాలు ఏర్పాటు చేయకపోవడం వలన వాహనదారుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు. రోడ్లపై వరి ధాన్యం కుప్పలు పోయడం సరికాదని ఒకవేళ రోడ్డుపై ధాన్యం కుప్పలు పోసుకునే విధివిధానాలను పోలీసులు అధికారులు సూచించాలని వాహనదారులు కోరుతున్నారు.

**- కల్లాల కోసం అవగాహన కల్పించక...**

రైతులకు వడ్లు ఆరబెట్టేందుకు కల్లాలు లేకపోవడంతో రోడ్లపై ఆరబోస్తున్నారు. కల్లాల నిర్మాణం కోసం గతంలో ఈజీఎస్ కింద నిధులు కేటాయించినప్పటికీ సద్వినియోగం చేసుకునేలా అధికార యంత్రాంగం సరైన అవగాహన కల్పించకపోవడంతో సత్ఫలితాలు ఇవ్వలేదు. అధికారులు రైతులకు అవగాహన కల్పించి కల్లాల నిర్మాణం చేసుకునేలా ప్రోత్సహించి ఉంటే పరిస్థితి కొంతవరకు మారి ఉండేది. అవగాహన కల్పించకపోవడం కారణంగా చాలామంది రైతులు కల్లాల నిర్మాణానికి ముందుకు రాలేదని తెలుస్తోంది.

## అకాల వర్షాలతో రైతులు అల్లాడుతుంటే....

# ముఖ్యమంత్రి విదేశీ పర్యటనలా?

(మొదటి పేజీ తరువాయి)

ధ్వజమెత్తారు.వక్ఫ్ బిల్లుకు వ్యతిరేకంగా నిన్న దారుస్సలాంలో జరిగిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ స్పాన్సర్డ్ కార్యక్రమమేనని పునరుద్ఘాటించారు. వక్ఫ్ ఆస్తులను దోచుకున్న బడా చోర్లంతా కలిసి నిన్నటి మీటింగ్‌లో పాల్గొని బీజేపీపై విషం చిమ్ముతున్నారని మండిపడ్డారు. మజ్లిస్ నేతలు విష సర్పాల కంటే డేంజర్ అని వ్యాఖ్యానించారు. ముస్లిం ఓట్లను దండుకుని ముస్లింలను ఆదుకోకుండా వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటున్నారని అన్నారు.దారుస్సలాంలో నిన్న మజ్లిస్ ఏర్పాటు చేసిన బహిరంగ సభ ముమ్మాటికీ కాంగ్రెస్ పార్టీ స్పాన్సర్డ్ ప్రోగ్రాం. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కర్త, కర్మ, క్రియగా మారి ఆర్థిక సాయం చేసి నిర్వహించిన సభ. వక్ఫ్ ఆస్తులను కాజేసి ముస్లింల పొట్టకొట్టిన బడా చోర్లంతా కలిసి మీటింగ్ కు హాజరై ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. విష సర్పాలు ఎంతటి ప్రమాదకరమో ముస్లింలపట్ల ప్రేమ నటిస్తూ వక్ఫ్ ఆస్తులను దోచుకుతింటూ ముస్లింలను మురికి కూపాల్లోకి నెట్టేసిన మజ్లిస్ నేతలు అంతకంటే డేంజర్. అంబేద్కర్ పెట్టిన భిక్షవల్లే ప్రధాని కాగలిగానని నిండు పార్లమెంట్ లో ప్రకటించిన మహానేత నరేంద్రమోదీ అని అన్నారు. అంబేద్కర్ ఆలోచనలను, ఆశయాలను సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు, అణగారిన వర్గాల జీవితాల అభ్యున్నతి కోసం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్న గొప్ప వ్యక్తి ప్రధాని అని అన్నారు.అంబేద్కర్ కు అసలు సిసలైన వారసుడు మోదీ అని ఏటా లక్షా 25 వేల మంది దళితులను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్న మహానేత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అని తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో దళిత, బడుగు, బలహీనవర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన గొప్ప పార్టీ బీజేపీ. అంబేద్కర్ పేరును ఉచ్చరించే అర్హత కూడా ఒవైసీకి లేదని అన్నారు.వక్ఫ్ బిల్లును వ్యతిరేకిస్తున్న నాయకులను నేను అడిగేదొక్కటే సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) నివేదిక ప్రకారం దేశంలో 8 లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. వక్ఫ్ ఆస్తుల్లో సగానికి పైగా కొల్లగొట్టింది వక్ఫ్ బోర్డు ముసుగులో పెత్తనం చెలాయిస్తున్న వాళ్లు కాదా? వక్ఫ్ ఆస్తులపై ఏటా 12 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తుంటే... ఆ సొమ్మునంతా దిగమింగుతోంది మీరు కాదా?ఒక్క తమిళనాడులోనే 2 వేల కోట్ల విలువైన వక్ఫ్ ఆస్తులను ఆక్రమించుకుంది మీరు కాదా? వక్ఫ్ పేరుతో ఇతర మతస్తుల, ఆలయాల, గురుద్వారాల భూములను కొల్లగొట్టింది ఈ దొంగలే కాదా? స్వాతంత్ర్య సమరయోధుల స్మారక చిహ్నాలను, మందిరాల, గురుద్వారా భూములను కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటూ ఆక్రమించుకున్నది నిజం కాదా? తమిళనాడులోని 15 వందల ఏళ్ల నాటి పురాతన చంద్రశేఖర ఆలయ భూములను కూడా వక్ఫ్ భూములను పేర్కొంటూ క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా? హర్యానాలోని గురుద్వారా భూమిని ఆక్రమించుకుంది వాస్తవం కాదా? కర్నాటక లింగాయత్ ల వ్యవసాయ భూమిని, కేరళలోని క్రైస్తవ మత్స్యకారుల భూములను కూడా వక్ఫ్ భూములని క్లెయిమ్ చేసుకుంది నిజం కాదా?తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉంటే అందులో 80 శాతం భూములు ఈ దొంగలే స్వాధీనం చేసుకుంది నిజం కాదా? ఒవైసీ కుటుంబంతోపాటు మజ్లిస్ నాయకులు, సోకాల్డ్ వక్ఫ్ బోర్డు సభ్యులంతా వక్ఫ్ ఆస్తులను దోచుకుని ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వ్యాపార సంస్థలు నిర్మించి కోట్ల రూపాయల వ్యాపారం చేస్తోంది నిజం కాదా అని విమర్శించారు.ఈ 77వేల ఎకరాల్లో ఒక్క గజం అయినా పేద ముస్లింలకు ఇచ్చారా, వక్ఫ్ ఆస్తులపై వచ్చే ఆదాయంలో ఒక్క రూపాయి అయినా పేద ముస్లింలకు ఖర్చు చేశారా, ఏ ఒక్క పేద ముస్లిం జీవితాన్నైనా బాగు చేశారా, కనీసం పాతబస్తీలో మురికి కూపాల్లో బతుకుతున్న ముస్లింలకు గజం జాగా అయినా ఇచ్చారా అని ప్రశ్నించారు.5లక్షల కోట్ల రూపాయల విలువైన వక్ఫ్ ఆస్తుల్లో పేద ముస్లింలకు కేటాయించిందెంత ఆ ఆస్తులపై వచ్చే ఆదాయంలో వాళ్ల కోసం ఖర్చు చేసిందెంత అసలు ఆ సొమ్మంతా ఎటు పోతోంది ఎవరి ఆధీనంలో ఎన్ని వక్ఫ్ ఆస్తులున్నాయో బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు.హైడ్రాను ఏర్పాటు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వక్ఫ్ ఆస్తులపై విచారణ జరిపించే దమ్ముందా ఎన్ని భూములు ఆక్రమణకు గురయ్యాయి ఎవరు ఆక్రమించారు అందులో ఒవైసీ కుటుంబం ఎంత దోచుకుంది. వక్ఫ్ ఆస్తులపై ఏటా ఎంత ఆదాయం వస్తోంది ఆ సొమ్మును వేటి కోసం ఖర్చు చేస్తున్నారు. పేదల సంక్షేమం కోసం ఎంత ఖర్చు చేశారనే వివరాలపై శ్వేత పత్రం విడుదల చేసే దమ్ముందా అని ప్రశ్నించారు.అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టపోయి రైతులంతా అల్లాడుతుంటే వారిని ఆదుకోవాల్సిన ముఖ్యమంత్రి జపాన్ పర్యటన పేరుతో విదేశాలకు వెళ్లడం ఎంతవరకు కరెక్ట్, గత ప్రభుత్వ హయాంలో పంట దెబ్బతిన్న రైతులకు పరిహారం ఇవ్వలే. ఈ ప్రభుత్వం అదే పంథా కొనసాగిస్తోంది. ఇకనైనా వెంటనే రైతులను ఆదుకోవాలని సీఎం మంత్రులకు ఆదేశాలివ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా రెవ పాస్టర్ ఏసు రత్నం మాట్లాడుతూ ఈస్టర్ పునరుత్థాన ఆదివారం అని కూడా పిలుస్తారని, ఇది ఏసు మృతులలో నుండి పునరుత్థానాన్ని గుర్తుచేసుకునే క్రైస్తవ పండుగ అని తెలిపారు. సాంస్కృతిక సెలవు దినం, ఇది కొత్త నిబంధనలో రోమన్లు కల్వరి వద్ద సిలువ వేసిన తరువాత ఆయన సమాధి చేసిన మూడవ రోజున జరిగినట్లు వర్ణించబడిందని అన్నారు. ఇది ఏసు యొక్క ప్రేమ పరాకాష్ట, దీనికి ముందు 40 రోజుల ఉపవాసం, ప్రార్థన చేస్తారని, పరలోకము నుండి దిగివచ్చినవాడే, అనగా పరలోకములో ఉండు మనుష్యకుమారుడే తప్ప పరలోకమునకు ఎక్కిపోయిన వాడెవడును లేడని అన్నారు. ఈ సందర్భంగా జమ్మికుంట పాస్టర్ సభ్యులు మాదాసి సునీల్, ప్రకాష్, ప్రమోద్ రావు, ప్రకాష్, బాబు రావు, పూర్ణ చందర్, సువార్త, భాగ్యవతి, భాను ప్రసన్న, మహేశ్వరి, రమ, ఎఫ్సిబా, ప్రజలు పాల్గొన్నారు.



## మతాల మధ్య చిచ్చు పెడుతూ రాజ్యాంగాన్ని విచ్ఛిన్నం చేయడానికి బిజెపి కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న కులాలు,మతాలు, జాతులు, ప్రాంతాలు కలిగి ఉన్నాయని అన్ని వర్గాల వారు నీళ్ల పాలలాగా కలిసి ఉండే దేశంలో బిజెపి ప్రభుత్వం వారి మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు చేస్తున్నదని,మతం ముసుగులో అనేక మంది రెచ్చగొడుతూ పౌరుల హక్కులను హరిస్తుందని,పౌరసత్వం,370 ఆర్టికల్,కాశ్మీర్ సమస్య ఇలా అనేక విషయాలలో తప్పిదాలు చేస్తూ బీజేపీ తన సొంత లాను అమలు చేయాలని చూస్తుందని ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలో పొందుపరిచిన అంశాలను పక్కదారి పట్టించడం,ప్రజల దృష్టిని మరల్చడం కోసం బీజేపీ చేయని ప్రయత్నం లేదని, వక్ఫ్ బోర్డు కమిటీ లో ముస్లిమేతరులను తెస్తారని ప్రశ్నించారు. భారత దేశ ఆర్థిక సంపద కొద్దిమంది చేతిలోకి కేంద్రీకృతం అవుతుందని, దేశంలో ఉద్యోగ అవకాశాలు కల్పించడం లేదని, బ్రిటిష్ కాలంలో ఉన్న కార్మిక చట్టాలను తీసివేసి నాలుగు కోడలుగా విభజన చేస్తుందని రైతు సమస్యలు అలాగే ఉన్నాయని పేదరికం లేదని చెప్పడం కోసం చాలా తెలివిగా రెండు మూడు శాతం మాత్రమే ఉన్నదని అన్యాయంగా బీజేపీ అబద్దాలు చెబుతుందనీ, ప్రపంచంలో భారతదేశ 19వ స్థానంలో ఉందని దేశంలో ఏ రంగం చూసిన దేశ స్థితిగతులు సరిగా లేవని అన్నారు. మావోయిస్టులను చంపమని భారత రాజ్యాంగంలో ఏమైనా పొందుపరచారా? కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాకి ఆ అధికారం ఎవరిచ్చారని, తప్పు చేస్తే కేసులు పెట్టి కోర్టుల ముందు ప్రవేశపెట్టాలి తప్ప చంపడం ఏంటని, దేశంలో ప్రశ్నించే వారిని చంపడమే బిజెపి ఏజెండానా అని అన్నారు.అబద్దాలను నిజాలుగా చూపించడం కోసం పైకి మాత్రం అంతా ప్రశాంతంగా ఉందని చెప్పుతూ పాము కోరల్లో విషం లాగా చిమ్మడం బిజెపికి తగదని సాంబశివరావు హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల కుప్పలాగా తయారు చేసిందని రానున్న రోజుల్లో మాదే అధికారం అని బిఆర్ఎస్ పదేపదే చెప్పుకు తిరుగుతుందని, అధికారం ఉంటేనే కెసిఆర్ ప్రజల మధ్యకు వస్తాడా లేకుంటే రాడా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి ప్రయత్నాలు చేస్తుందని అప్పుల ఊబి నుండి ఎలా బయటపడాలో ఇప్పుడిప్పుడే ఆలోచన చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో ఆర్టీసీ సింగరేణి జెన్కోలాంటి సంస్థలను ప్రైవేట్ సంస్థల వారి చేతుల్లోకి తీసుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది వాటిని ప్రభుత్వం తిప్పి కొట్టాలని లేనిపక్షంలో స్నేహపూర్వకంగా కలిసి ఉన్న మేము ఉద్యమాలు నిర్వహించక తప్పదని అలాగే ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే ప్రజా సమస్యలు పరిష్కరించకపోతే భవిష్యత్తులో పోరాటాలకు కూడా వెనకాడమని సాంబశివరావు అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి,కొయ్యడ సృజన్ కుమార, బోయినిఅశోక్, టేకుమల్ల సమ్మయ్య లు పాల్గొన్నారు.

## 30న గ్రామపంచాయతి కార్మికుల జిల్లా సదస్సు

**- సిఐటియు**

**సూర్య, హుజూరాబాద్:**

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 30వ తేదిన జిల్లా కేంద్రంలో గ్రామపంచాయతి కార్మికుల సదస్సు నిర్వహిస్తున్నట్లు సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ తెలిపారు. ఆదివారం సిఐటియు కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పత్రిక ప్రకటనలు, మీడియా ప్రెస్ మీట్ లు వరకే పరిమితం కాకుండా, పంచాయతి కార్మికులందరికి నేరుగా గ్రీన్ ఛానల్ ద్వారా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే అన్ని గ్రామాలలో చెల్లించాలని, ఆన్ లైన్ లో పేర్లు నమోదు లేని కార్మికుల పేర్లు వెంటనే నమోదు చేయాలని, వారికి కూడా రూ. 9,500 వేతనం ఇవ్వాలని, ప్రతి కార్మికుడికి పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయం అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి ఎన్డీగా రవీందర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కాశిపాక శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి మహంకాళి కొమరయ్య, జిల్లా కమిటి సభ్యులు ఎలుకపల్లి సారయ్య, వడ్లూరి లక్ష్మీనారాయణ, కొత్తూరు మల్లయ్య, బండ సమ్మయ్య, గుగ్గిల రాములు, ఉమ్మడి శ్రీకాంత్, గరిగంటి రవి తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ హయాంలోని అభివృద్ధి

**- వ్యక్తిగత విమర్శలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టండి - సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు**

**సూర్య గంభీరావుపేట**

బిఆర్ఎస్ హయాంలోనే గంభీరావుపేట అభివృద్ధి జరిగిందని కాంగ్రెస్ నాయకులు వ్యక్తిగత విమర్శలు ఆరోపణలు ఆపి అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు పేర్కొన్నారు. ఆదివారం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నాయకులపై వ్యక్తిగత విమర్శలు ఆపి మండల అభివృద్ధిపై దృష్టి పెట్టాలని సూచించారు. కొనుగోలు కేంద్రంలో స్థానిక మంత్రి కేటీఆర్ ఫోటో లేదని అన్నందుకు దాడులు చేయడం సరికాదని ప్రజాస్వామ్య దేశంలో ప్రతి ఒక్కరికి ప్రశ్నించే హక్కు ఉంటుందని మేము ప్రతిపక్ష పాత్ర పోషిస్తున్నామని మీరు అభివృద్ధి చేస్తే సహకరిస్తామని అన్నారు. మండల కేంద్రం



లో అంతర్జాతీయ హంగులతో కేజీ టు పీజీ విద్యాసంస్థ నెలకొల్పి జాతీయస్థాయిలో ఉత్తమ అవార్డు తీసుకొచ్చిన ఘనత కేటీఆర్ దేనని అన్నారు. కాలేశ్వరం ప్రాజెక్టు ద్వారా మల్లన్న సాగర్ నుండి కూడా వెళ్లి చెక్ డాములు నింపి మండు టెండలో ఎగువ మానేరు నింపి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశామని మారుమూల గ్రామమైన శ్రీ గాదలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం, మానేరు వాగులో కోట్ల రూపాయలతో నాలుగు చెక్ డ్యాముల నిర్మాణం, ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి లింగన్నపేట- గంభీరావుపేట మధ్యలో మానేరు వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కొరకు రూ. 17 కోట్లు మంజూరు చేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీ దేనన్నారు. 55 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మండలంలో ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలన్నారు. వ్యక్తిగత విమర్శలు ఆపి అభివృద్ధి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు వెంకట యాదవ్, మండల యూత్ అధ్యక్షుడు ఎడబోయిన రత్నాకర్, మండల ప్రధాన కార్యదర్శి గంధ్యాడపు రాజు, నాయకులు దయాకర్ రావు, లింగం యాదవ్, ముచర్ల మల్లేశం యాదవ్, ఏడబోయిన రాజు, వెంకటస్వామి గౌడ్, పంపరి మహేష్, వేణు, ఆకునూరి రాజేందర్, వహీద్, కిషోర్, రమేష్, మిను శంకర్, అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం

**- జీఐజెడ్, టామ్ కామ్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రోగ్రాం**
**- ఎంపిక వారికి నెలనెలా లక్షల్లో వేతనాలు**
**- జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ అందిస్తూ, కొలువులు అందించే ప్రత్యేక కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ట్రిపుల్ విన్ ప్రాజెక్టు కింద జర్మనీలో ఉపాధి అవకాశాల కోసం అర్హులైన నర్సింగ్ సిబ్బందికి ఉచిత శిక్షణ, నియామకం లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వ కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ పరిధిలోని రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్,టామ్ కామ్ ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రకటించింది. జర్మన్ ఫెడరల్ ఎంప్లాయిమెంట్ ఏజెన్సీ బీఎ, జర్మన్ ఆర్గనైజేషన్ ఫర్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ జీఐజెడ్ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

**- అర్హతలు, ఎంపిక విధానం**

తెలంగాణలోని గుర్తింపు పొందిన కాలేజీల నుంచి జీఎన్ఎం,బీఎస్సీ నర్సింగ్ చేసి, వయసు 21 నుండి 38 ఏళ్ల మధ్య ఉండాలి. ఇండియన్ నర్స్ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌తో జీఎన్ఎం అభ్యర్థులకు కనీసం 3 ఏళ్ల ప్రొఫెషనల్ వర్క్ ఎక్స్‌పీరియన్స్ ఉండాలి. వృద్ధుల సంరక్షణ, పాలియేటివ్ కేర్‌లో నర్సింగ్ అనుభవం, షిఫ్టుల్లో పని చేయడం, ఇన్-పేషెంట్ అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇస్తారు. ఇంటెన్సివ్ కేర్ లేదా ఇంటర్మీడియట్ కేర్ యూనిట్, జెరియాట్రిక్స్, లాంగ్ టర్మ్ కేర్ యూనిట్స్, కార్డియాలజీ, వార్డు,జనరల్ సర్జికల్ మెడికల్ వార్డు, నియోనాటాలజీ,న్యూరాలజీ,ఆర్థోపెడిక్స్, ఓటీ, సైకియాట్రీ వంటి విభాగాల్లో ఆసుపత్రి ఆధారిత నర్సింగ్ అనుభవం ఉండాలి.గత 6 నెలల్లో పొందిన బీ1 సర్టిఫికేట్ కలిగిన జర్మన్ లాంగ్వేజ్ స్కిల్స్ ఉన్న అభ్యర్థులకు ప్రాధాన్యం ఇస్తారు. ఎంపికైన అభ్యర్థులకు హైదరాబాద్‌లో బీ1 స్థాయి వరకు జర్మన్ నేర్చుకునే అవకాశం ఉంటుంది. జర్మన్ యజమానితో విజయవంతంగా నియామకం పొందిన తరువాత, వారు రిజిస్టర్డ్ నర్సుగా గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యే వరకు జర్మనీలోని ఆసుపత్రులలో నర్సింగ్ అసిస్టెంట్లుగా పని చేస్తారు.

**- ఎంపిక అయిన వారికి నెలకు రెండు లక్షల జీతం**

నర్సింగ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నప్పుడు 2300 యూరోలు భారతీయ రూపాయలలో 2.2 లక్షలు జీతం,రిజిస్టర్డ్ నర్సుగా గుర్తింపు పొందిన తర్వాత 2800 యూరోలు భారతీయ రూపాయలలో 2.6 లక్షలు జీతం అందించబడుతుందని రాఘవేందర్ వెల్లడించారు.ఆసక్తిగల అభ్యర్థులు మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్లు 94400 51581,94400 48500,94400 52081 సంప్రదించాలని,తమ రెజ్యూమ్ ను ఈ నెల 25వ తేదీ లోగా germanytriplewin 2025@gmail.comకు ఈమెయిల్ చేయాలని ఆయన వెల్లడించారు. అదనపు సమాచారం కోసం www.tomcom.telangana.gov.in వెబ్ సైట్‌ను సందర్శించాలని జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి రాఘవేందర్ తెలిపారు.

## చేతి వృత్తులను కాపాడాలంటున్న విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులు

**- కార్పొరేట్ జ్యువెలరీ షాపులు ఏర్పాటుకు నిరసన**
**- స్వర్ణకార వృత్తులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి**
**- స్వర్ణకార మండల అధ్యక్షులు చింతోజి బాలయ్య**

**సూర్య,ముస్తాబాద్**



ముస్తాబాద్ పట్టణంలో జగదాంబ కార్పొరేట్ జ్యువెలరీ దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల స్వర్ణకారుల జీవనం దుర్భారంగా మారుతుందని నిరసిస్తూ ఆదివారం మండల,వివిధ గ్రామాల విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంఘం సభ్యులు నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సంఘా సభ్యులు మాట్లా డుతూ హైదరాబాద్, సిద్దిపేట, కామారెడ్డి ప్రాంతాలకు పరిమితమైన కార్పొరేట్ జువెల్లరీ షాపులు మండలానికి వ్యాపించడంతో స్వర్ణకారుల వృత్తులు కనుమరుగాయి ఉపాధి లేక తమ బ్రతుకులు ఉరితాళ్ళు అవుతా యన్నారు.రాష్ట్రంలో స్వర్ణకారుల బతుకులు బాగుపడతాయనుకుంటే అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. కార్పొరేట్ వ్యాపారాలను నిరసిస్తూ మండల తహసిల్దార్ కార్యాలయంలో, స్థానిక పోలీస్ స్టేషన్లో, గ్రామపంచా యతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి రెడీమేడ్ కార్పొరేట్ వ్యాపారాలను ప్రోత్సహించక చేతి వృత్తులపై ఆధారపడిన స్వర్ణకారులని ఆదుకోవాలని కోరారు.కార్పొరేట్ జువెలరీ షాపులు వెలిస్తే నిరసనలు ర్యాలీలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చింతోజ్ బాలయ్య, పట్టణ అధ్యక్షులు చింతోజ్ శ్రీనివాస్, నారోజు రాజు, ఆవునూరి ప్రభాకర్, చిప్పలపెల్లి శ్రీనివాస్,వివిధ గ్రామాల స్వర్ణకార సంఘా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట మల్లికార్జున స్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

**- చెర్మన్‌గా బినమైన బాలరాజ్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం కొత్తపల్లి యాదవ సంఘం గుట్ట మల్లికార్జున స్వామి, చౌడాలమ్మ, దుర్గమ్మ ఆలయాల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బినమైన బాలరాజు యాదవ్ వైస్ చైర్మన్‌గా వర్కుటీ మల్లేశం యాదవ్, క్యాషియర్‌గా శెట్టి దేవ మల్లయ్య, కార్యదర్శిగా మాడుగుల స్వామి, ఉప కార్యదర్శిగా జిల స్వామి, సలహాదారుడిగా చిలుక శ్రీనివాస్,సభ్యులుగా గొడుగు లింగయ్య, పొన్నమేని మహేష్, గొండ్యాల మహేష్, పోసాని దేవయ్య, పెద్దమ్మ కాడ, ఎల్లం పెద్దమ్మ, కాడి రాములు, మాడుగుల చంద్రయ్య, నాయిని శ్రీను, ఎలుక రాజు, గొడుగు రాజు, పూల మెల్లి, ముత్యాలు గొడుగు చినరాజు, మాడుగుల రాజశేఖర్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని యాదవ సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## శ్రీ రేణుక మాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని సోమారంపేట గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ మాత భూమి పూజ మాజీ ఎంపిపి పూట్కూరి వెంకటరమణా రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించి పనులను ప్రారంభించారు.గ్రామ గౌడ సంఘంఅధ్యక్షులు, సభ్యులు కలిసి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ రేణుకా మాత ఆలయం త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, గ్రామ గౌడ సంఘం సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో అగ్నిమాపక అవగాహన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిరిసిల్ల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నరేందర్ సూచించారు.అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని సిరిసిల్ల ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.సిరిసిల్ల గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ నేతన్న చౌరస్తా వరకు ర్యాలీ సాగింది.అనంతరం అగ్నిమాపక సిబ్బందిచే నీటి విన్యాసాలు చేపట్టారు.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సిబ్బంది ఏవిధంగా మంటలను ఆర్పుతారో నీటిని ఏ విధంగా మంటలపై పోస్తారో వివరించారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలు, ఫ్యాక్టరీలలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తద్వారా ఆస్తి నష్టం జరగకుండా నివారించవచ్చని అన్నారు.ప్రతి దుకాణ యజమాని ఫైర్ సేఫ్టీని వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్లు రమణారావు,గూడూరి రవీందర్,లీడింగ్ ఫైర్ మాన్ టి.నరసింహాచారి,డ్రైవర్ ఆపరేటర్స్ గణేష్, అనిల్ కుమార్,ఫైర్ మెన్లు సాగర్ రెడ్డి,నాగరాజు, ప్రవీణ్ కుమార్,సాబీర్,సాయి కిరణ్,శశిధర్,శివాజీ, శివకుమార్,హెూంగార్డులు హరీష్,ఆఫీజ్‌లు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన నూతన వదువరులు

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా మనువడ గ్రామంలో వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన నూతన వధూవ రులు కట్ట విష్ణువర్ధన్,స్వాతి దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని ఇలానే తమరు కూడా మొక్కలు నాటి పర్యావరనికి పాటు పడాలని కోరుకుంటున్నాం. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న కుటుంబం సభ్యులు, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ పాల్గొన్నారు.

# పాత్రికేయుల మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## - జర్నలిస్టుల ఆరోగ్య భద్రతకు ప్రత్యేక పాలసీ తీసుకురావాలి
## - టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్

**సూర్య జగిత్యాల**

నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు,అనారోగ్య మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, ఫలితంగా అనేక మంది జర్నలిస్టులు ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో చనిపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆదివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయగాన సభలో జరిగిన దివంగత సీనియర్ జర్నలిస్టు యడ్లపల్లి నాగరాజు సంతాప సభలో ఆయన పాల్గొని నాగరాజు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం విస్మరిస్తుందని ధ్వజమెత్తారు.ఏళ్ళతరబడి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల ఇవ్వకపోవడం, సరైన వైద్య ఆరోగ్య సదుపాయాలు కల్పించకపోవడం వల్ల ఎంతో మంది జర్నలిస్టులు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు



చేసుకోవడం, అనారోగ్యంతో మరణించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గడిచిన పదేళ్లలో నాగరాజు లాంటి జర్నలిస్టులు వందల సంఖ్యలో చనిపోయా రని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలి స్టుల సంక్షేమానికి నూతన పాలసీ తీసుకువచ్చి సంక్షేమ చర్యలు చేపట్టాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అన్ని ప్రైవేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో ఉచిత వైద్య ఆరోగ్య సదు పాయం కల్పిస్తూ హెల్త్ కార్డులు జారీ చేయా లని, ఆర్థిక,ఆరోగ్య సమస్యలతో ఇబ్బందుల్లో ఉన్న జర్నలిస్టులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు. దాదాపు మూడున్నర దశాబ్దాలకు పైగా జర్నలిస్టుగా వివిధ పత్రికలు, టీవీ చానళ్ళలో పనిచేసిన యడ్లపల్లి నాగరాజు నిబద్ధత కలిగిన నికార్సయిన జర్నలిస్టు అని ఆయన కొనియాడారు. ఒకవైపు జర్నలిజం వృత్తిలో విలువలకు ప్రాధాన్యమిస్తూనే మరోవైపు జర్నలిస్టుల సమస్యలపై పోరాడిన నాగరాజు మరణం జర్నలిజం వృత్తికి, జర్నలిస్టులకు తీరని లోటు అని అన్నారు. ఈ సంతాపసభలో సీనియర్ జర్నలిస్టులు, పూర్వం నాగరాజుతో కలిసి పనిచేసిన సహ పాత్రికేయులు ఉప్పు సత్యనారాయణ, జే.పద్మారావు, మోహన్ రావు, జగన్ రెడ్డి, యుగంధర్, పొగాకుబాలకృష్ణ, రమేష్, జీహెచ్ జె హౌసింగ్ సొసైటీ డైరెక్టర్ యర్రమిల్లి రామారావు, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కె.పాండురంగారావు, ఫోటో జర్నలిస్టులు శ్రీధర్, రహీం, పర్వతాలు తదితరులు పాల్గొని దివంగత నాగరాజుకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దివంగత జర్నలిస్టు నాగరాజు క్రమశిక్షణ,నిబద్ధత కలిగిన జర్నలిస్టు అని, ఎవరికీ తలవంచని నిగర్వి అని అన్నారు. నాగరాజు మరణంతో తాము ఓ మంచి జర్నలిస్టు మిత్రుడిని కోల్పోయామని అన్నారు.

## గులాబి దళ బలమెంతో ఈ సభ ద్వారా చూపేడదాం

### - వేములవాడ బిఆర్ఎస్ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ

**సూర్య - కథలాపూర్**



గులాబీ దళ బలమెంతో ఈ సభ ద్వారా చూపేడ దమని వేములవాడ బి ఆర్ ఎస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మి నరసింహ రావు అన్నారు. ఆదివారం మండలంలోని ఎస్ ఆర్ ఆర్ ఫంక్షన్ హాల్లో ఎర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బి ఆర్ ఎస్ పార్టీ స్థాపించి 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ఆద్వర్యంలో రజతోత్సవ వేడుకలను ఈ నెల 27న వరంగల్ లో ఘనంగా నిర్వహిస్తోంది.ఈ సభకు భారీగా భారాస కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదని , రుణమాఫీ, కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం, వివిధ రకాల పెన్షన్ ల పెంపు, భూమి లేని వారికి రైతు భరోసా, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో పథకాలను అమలు చేస్తామని ఇప్పటికీ నెరవేర్చలేకపోవడం లాంటి విష యాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలను అన్నారు. ఈ కార్యక్రమంలో భారాస సీనియర్ నాయకులు గండ్ర కిరణ్ రావు, మామిడి పెల్లి రవీందర్, గడ్డం భూమరెడ్డి,చీటి విద్యా సాగర్ రావు, మిర్యాల వేంకటేశ్వర రావు, శీలం మోహన్ రెడ్డి, దొప్పల జలంధర్, కోలి నరేందర్ రెడ్డి, గంగం గంగారెడ్డి, జెల్ల వేణు, శేఖర్ మేడిపల్లి సాయి రెడ్డి, జిల్లా రాజు, పొన్నం నరేందర్, ముంజ రమేశ్, నల్ల గంగాధర్, బాలే గంగాధర్, ఎ జి బి మహేందర్, ఎనుగు ఆది రెడ్డి, ఇర్ఫాన్, ఆన్నారపు నర్సయ్య, వెగ్యారపు లింబాద్రి, కాసరపు జలంధర్, సీతారం నాయక్, లావుద్య రవి , ప్రేమ్ సాగర్ రావు, మైస శ్రీధర్, కోట లక్ష్మి నర్సయ్య, బూపెల్లి సంజీవ్,కోట శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భావితరాలకు మార్గదర్శకుడు
# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్

**సూర్య జగిత్యాల**




డా. బాబా సాహెబ్ భీమ్ రావు అంబేద్కర్ దేశానికి అందించిన అమూల్యమైన సేవలు, సమానత్వం, న్యాయం సామాజిక సంస్కరణలో వారి ఆలోచనలు, ఆశయాలను, ఆదర్శల ద్వారా భవిష్యత్ తరాలు స్ఫూర్తి పొందటంతో పాటు స్మరించుకోవటం మా లక్ష్యం అని సభ్యులు కొనియాడారు.ఆదివారం ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని తహసీల్దార్ చౌరస్థలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కన్వీనర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథి రిటైర్డ్ ఏంఈవో మద్దెల నారాయణ పూల మాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిక్కీ కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్ తో పాటుగా సీనియర్ అంబేద్కరిస్ట్ నక్క విజయ్‌మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బొల్లం ప్రభాకర్, చింతకుంట్ల గంగాధర్, శేర్ల రమేష్, మ్యాదరి రమేష్, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, సీనియర్ అంబేద్కర్ వాది దాసరి లక్ష్మణ్, నల్ల విజయ్, బిసి నాయకుడు జీకూరి శ్రీహరి, కొడిపెల్లి సురేష్, బొల్లమల్ల పూర్ణచందర్, మోదిగాం మధు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ ఆలయంలో మాజీ ఎమ్మెల్సీ ప్రత్యేక పూజలు

**సూర్య సారంగాపూం**



సారంగాపూర్ మండలంలోని రేచపల్లి అటవీ ప్రాంతంలో నూతన0గా నిర్మిస్తున్న హనుమాన్ ఆలయంలో కరీంనగర్ పట్టభద్రుల మాజీ ఎమ్మెల్సీ టీ జీవన్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మూడు రోజులుగా జరుగుతున్న విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా నేటితో ముగిసినట్లు నిర్వాహకులు తెలిపారు.అనంతరం నిర్వాహకులు భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొండ్ర రామచంద్రారెడ్డి,మాజీ ఎంపీటీసీ భూక్యా లావణ్య రాథోడ్,నాయకులు మోత్కురి ప్రసాద్ గౌడ్, ఆసాడి రాజన్న ,నరసింహ రెడ్డి,గౌరీశెట్టి రాజన్న,సంజీవ రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు అసాడి హరీష్,బేర మహేష్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహపూర్వక వాతావరణంలో
# క్రికెట్ ఆడడం అభినందనీయం

### - జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



స్నేహపూర్వక వాతావరణం లో క్రికెట్ ఆడడం అభినందనీయమని జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారి డా జైపాల్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో ఎస్కే ఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో టీచర్స్ క్రికెట్ లీగ్(టిసిఎల్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ కు ఆదివారం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2006 సంవత్సరం నుండి ప్రతి సెలవు దినంలో, గడిచిన 19 సంవత్స రాలుగా క్రికెట్ ఆడుతున్న టీచర్స్, పోలీస్, డాక్టర్స్ అందరూ కలిసి ఆడటం అభినందనీయం అన్నారు.ఆటలు శారీరక,మానసిక ఆరోగ్యం పెంచడంతో పాటు,స్నేహాభావం పెంపోందిస్తుందని, ఈ సందర్భంగా టోర్నమెంట్ లో పాల్గొంటున్న క్రీడాకారులు అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బోగ రమేష్,మేనేజర్ బోయిన సురేష్ కుమార్,డాక్టర్ శ్రీనివాస్, నాలుగు టీంల కెప్టెన్ లు అయిల రఘుపతి, రాచమల్ల మహేష్,వుటూరి హరీష్,తుల సంజీవ్, సభ్యులు కె.గంగారెడ్డి, బొమ్మకంటి శ్రీనివాస్,రవి,భాస్కర్,కృష్ణారెడ్డి,గంగాధర్,జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమల లక్ష్మీ 4వ వర్ధంతి వేడుకలు

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ తల్లి లక్ష్మి 4వ వర్ధంతి సందర్భంగా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో గల నివేదిత కృష్ణారావు ఆశ్రమంలో నివసిస్తున్న నిరాశ్రయులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు అనంతరం కోరుట్ల బస్టాండ్ ఆవరణలోని నిరాశ్రయులకు అన్న వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ వసంత దంపతులతో పాటు తోడేటి శంకర్ గౌడ్ ,మ్యాకల నర్సయ్య ,కోట గంగాధర్ గౌడ్, తెడ్డువిజయ్ గంగాధర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం

**సూర్య ఇబ్రహీంపట్నం**



మండలంలోని వర్షకొండ గ్రామంలోని శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీనివాసునితో శ్రీదేవి, భూదేవిలతో కళ్యాణ వేడుకలు అంగరంగ వైభవంగా అర్చకులు చక్రపాణి మాధవాచార్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా కళ్యాణ వేడుకలతో పాటు గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దొంతుల శ్యామల తుకారం, మాజీ ఎంపిటిసి పోనకంటి వెంకట్, మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు సల్కం నరసయ్య, దోమకొండ చిన్న రాజన్న, జోగ దనంజయ, రాంగిరి శ్యాం కుమార్, చింతకుంట శ్రీనివాస్, చిన్నయ్య, సంజీవ్, నాయకులు మామిడి సురేష్ రెడ్డి బల్గురి కాశీరావు, భాస్కర్ రెడ్డి, అర్చకులు దివాకరచార్యులు, శ్రీధరాచార్యులు, నవీనాచార్యులు, భానుచార్యులు, రామాచార్య, అన్వేష్ చార్యులు, గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వర్క్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా జరిగిన సభలో పాల్గొన్న ఎంఐఎం అధ్యక్షుడు

**సూర్య- కోరుట్ల**



వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా దారు సలాములో ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో కోరుట్ల ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు రఫీ పాల్గొన్నారు. ఈయనతో పాటు కే సురేష్ నిజాం అబ్జర్వ్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com




## సింగరేణి ప్రజా పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**

పట్టణంలోని తిలక్ నగర్ డౌన్ లో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన "సింగరేణి ప్రజా పార్కు"ను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, సింగరేణి రామగుండం ఏరియా-1 జిఎం డి.లలిత్ కుమార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ పార్కులో మొక్కలు నాటి మాట్లాడుతూ తిలక్ నగర్ కాలనీ వాసుల కోరిక మేరకు సుమారు రూ.25 లక్షల వ్యయంతో సింగరేణి సంస్థ ద్వారా "సింగరేణి ప్రజా పార్కు" ను మూడు నెలల కాలంలోనే ఏర్పాటు చేసుకోవటం జరిగిందని, పార్కు ఏర్పాటు ద్వారా కాలనీలలో ఒక మంచి ఆహ్లాదకమైన వాతావరణం ఏర్పాడుతుందని అన్నారు. అదేవిధంగా రామగుండం ప్రాంతం ఇండస్ట్రియల్ ఏరియాగా పేరు గడిచిందని, నగరాన్ని మహానగరంగా తీర్చిదిద్దే ఉద్దేశంతో గోదావరిఖని పట్టణ అభివృద్ధే ధ్యేయంగా సింగరేణి, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అనేక అభివృద్ధి పనులను చిపడుతున్నట్లు వివరించారు. సంక్షేమమే ధ్యేయంగా సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులతో అనేక అభివృద్ధి పనులను చేపట్టామని తెలిపారు.



ఇంకా ఈ కార్యక్రమంలో రామగుండం ఏరియా-1 ఎస్ఓటు జిఏం గోపాల్ సింగ్, డిజీఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, డిజిఎం ఏరియా వర్క్ షాప్ జితేందర్ సింగ్, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, సీనియర్ పిఓ హనుమంతరావు, నాయకులు మహంకాళీ స్వామీ, బొంతల రాజేష్ పెద్దేల్లి ప్రకాష్, ఎండి.ముస్తఫా, ఏరియా సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అనంతరం పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో ఆధునిక క్యాథ్ ల్యాబ్ ఏర్పాటు పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పరిశీలించి త్వరితగతిన క్యాథ్ ల్యాబ్ ను అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను కోరారు.

## పదేళ్ల పాలనలో ధాన్యం రైతులను బిఆర్ఎస్ నాయకులు దోచుకున్నారు

**- కాంగ్రెస్ పాలనలో నాలుగు పంటలుగా ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నాం**
**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు**

**సూర్య జూలపల్లి**

పదేళ్ల పాలనలో ధాన్యం రైతులను బిఆరెస్ నాయకులు దోచుకున్నారని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన నుండి నాలుగు పంటలుగా ఎలాంటి కోతలు లేకుండా ధాన్యం కొనుగోలు చేయిస్తున్ననని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు.మండలంలోని పెద్దపూర్, తేలుకుంట చీమలపేట, నాగులపల్లి గ్రామాల్లో ఆదివారం సింగిల్ విండో,ఐకెపిల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అప్పటి ఎమ్మెల్యే,స్థానిక బిఆర్ఎస్ నాయకులు మిల్లర్లతో కుమ్మక్కై రైతులను తరుగు పేరిట క్వింటాలుకు ఐదు నుండి పది కిలోల వరకు దోచుకుని



పంచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటినుండి ప్రస్తుతం నాలుగో సారి కోతలు లేకుండా కొనుగోలు జరుగుతున్నట్టు చెప్పారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి అవినీతి వ్యవహారాలు జరగకుండా ఎప్పటికప్పుడు స్వయంగా డేగ కళ్ళతో పర్యవేక్షణ చేస్తానని నిర్వాహకులను హెచ్చరించారు. కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చి తూకం వేసి తక్ పట్టీలను పొందిన 48 గంటల్లోనే వారి ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని,రుణమాఫీ,సన్న వడ్లకు బోనస్ వంటి సంక్షేమ పథకాల వల్ల రైతుల కుటుంబాల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ధూళికట్ట సింగిల్ విండో చైర్మన్ పుల్లూరి వేణుగోపాలరావు,జూలపల్లి మాజీ సర్పంచ్ నరసింహం,ఈర్ల స్వామి,బండి స్వామి,మండల వ్యవసాయ అధికారిని ప్రత్యూష,ఐకేపీ ఏపీఎం పద్మ,సిసి తమ్మడవేన మల్లేశం,నిర్వాహకులు బుర్ర స్వప్న,నల్లల సవిత,కంకణాల వనిత, శ్రీరామల సుశీల,ఆయా గ్రామాల రైతులు, కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులు పాల్గొన్నారు.

### మహిళల స్వయం ఉపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**- ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య ఎలిగేడు**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత నందిస్తూ ప్రోత్సహిస్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట



విజయ రమణారావు అన్నారు. ఎలిగేడు మండలం దూళికట్టలో ఇందిరమ్మ మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి కుట్టు, స్కూల్ డ్రెస్‌ల టైలరింగ్ కేంద్రాన్ని ఆదివారం స్థానిక నాయకులతో, మహిళలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే స్కూల్ డ్రెస్‌లను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని పథకాలను ప్రవేశపె డతామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా బస్సులను కొను గోలు చేసి ఆర్టీసీకి అద్దెకు నడి పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దని తెలిపారు. తెలం గాణ రాష్ట్ర మహిళా సోదరీమణులు కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వం లక్ష్యమని మహిళామణులు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకో వాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మహిళలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుల్తానా పూర్‌లో ఉచిత వైద్య శిబిరం

**సూర్య ఎలిగేడు**

మండలంలోని సుల్తానాపూర్ గ్రామంలో ఆదివారం యశోద హాస్పిటల్స్ డాక్టర్ సునీల్, డాక్టర్ ప్రసాద్, డాక్టర్ నిఖిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



నిర్వహించారు ప్రజలకు బి పి, రక్తపరీక్షలు, ఈ సి జి వంటి మొదలగు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వేంకటేశ్వర రావు, డాక్టర్ సునీత, డాక్టర్ జయదేవ్, డాక్టర్ నిఖిల్, వైద్య సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జేఎన్టీయూ కళాశాలలో ప్రశాంతంగా ముగిసిన పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యోగాల రిక్రూట్మెంట్ పరీక్షలు ఆదివారం మంథని జేఎన్టీయూ ఇంజనీరింగ్



కళాశాలలో ముగిశాయి. చివరి రోజున మూడు సెషన్స్‌లలో పరీక్షలు జరిగాయి. ఉదయం ఫీల్డ్ అసిస్టెంట్ జరిగిన పరీక్షలో 100 మందికి 64 మంది హాజరు కాగా 36 మంది గైర్హాజరయ్యారు. మధ్యాహ్నం రికార్డు అసిస్టెంట్ పరీక్షలో 100 మందికి 58 హాజరైనారు. సాయంత్రం అసిస్టెంట్ పరీక్షలకు 100 మందికి గాను 67 మంది హజరైనట్టు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రామగిరి ఎస్సై చంద్ర కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

## కేంద్ర మంత్రి బండికి స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**సూర్య జూలపల్లి**

పెద్దపల్లి నుండి చొప్పదండికి వెళ్తున్న కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఆదివారం జూలపల్లి మండల



కేంద్రంలో స్థానిక బిజెపి నాయకులు స్వాగతించి శాలువాలతో సన్మానించారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికులవలె పనిచేసి పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,గుమ్మడి శంకరయ్య,మేరుగు కనకయ్య,అనంతుల రమేష్,దొడ్ల రాజయ్య,అమరగాని కుమార్, ఎల్లేశం, న్యాతరి ఆశిష్,పెసరు రాజు,రాయమల్లు ఉమేష్ తదితరులు ఉన్నారు

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా పెగడ రమేష్ యాదవ్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

యాదవ కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెద్దపెల్లి జిల్లా పెదపెల్లి మండలం



పెద్దకల్వల గ్రామానికి చెందిన పెగడ రమేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. శనివారం హైదరాబాదులో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పెగడ రమేష్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర నాయకులు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవ హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. ప్రతి జిల్లా తిరుగుతూ యాదవుల హక్కుల కోసం పోరాడుతానని అనునిత్యం యాదవ్ జాతి కోసం తపన పడతానని యాదవ జాతికి ఎలాంటి ఆపద ఉన్న అందుబాటులో ఉంటానని తెలిపారు. పెద్దపెల్లి జిల్లా వాసులైన పెగడ రమేష్ యాదవ్‌కి రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా అవకాశం వచ్చినందుకు పెద్దపల్లి జిల్లా యాదవులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, దూదిమెట్ల బాలరాజు యాదవ్, అనూష యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, అన్వేష్ యాదవ్,శ్రావణ్ యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల 27న పరీక్షలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల 27న పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. ఆన్ లైన్‌లో అప్లై చేసుకున్న విద్యార్థులు 6వ తరగతికి 27న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు నుండి నాలుగు గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అప్లై చేసుకున్న విద్యార్థులు ఈనెల 21 నుండి హాల్ టికెట్స్ ఆన్ లైన్ అందుబాటులో ఉన్నాయని, వాటిని డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.

## ధర్మారం ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి కొరకు, మిగిలి ఉన్న 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల పాఠశాల ప్రవేశాలకు సంబందించి ప్రవేశ పరీక్ష ఈ నెల 27 వ తేదీ ఆదివారం ఉంటుందని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు. ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం ఆన్లైన్‌లో అప్లై చేసిన విద్యార్థులు అందరూ telnaganams.cgg.gov.in గవర్నమెంట్ వెబ్ సైట్ ద్వారా 21వ తేదీ సోమవారం నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని,ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 27 ఆదివారం ఉదయం 10.00 నుండి 12.00 వరకు 6వ తరగతికి సంబంధించి ప్రవేశ పరీక్ష, అదే రోజు మధ్యాహ్నం 2.00 నుండి 4.00 వరకు 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు పరీక్షలు నిర్వహించటం జరుగుతుంది. ప్రవేశ పరీక్ష సెంటర్ ధర్మారం ఆదర్శ పాఠశాల అని ఎగ్జామ్‌కి సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని,విద్యార్థులు, తల్లితండ్రులు పరీక్ష రోజు అరగంట ముందు పాఠశాల సెంటర్ వద్ద చేరుకోవాలని,పరీక్షకు సంబంధించి విద్యార్థులు సిద్ధంగా ఉండాలని ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు.

# పంచాయతీ కార్మికుల బకాయి జీతాలు తక్షణమే ఇవ్వాలి

## - సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

పంచాయతీ కార్మికుల కడుపులు మాడ్చోదు, బకాయి వెతనాలు వెంటనే చెల్లించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని సిఐటియు కార్యాలయంలో గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా విస్తృత స్థాయి సమావేశం జగిత్యాల జిల్లా అధ్యక్షుడు కోమటి చంద్రశేఖర్ అద్యక్షతన జరిగింది. ఈసందర్భంగా మే 20 న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కరపత్రం ఆవిష్కరణ చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ మాట్లాడుతూ జిల్లా పరిధిలోని వివిధ గ్రామ పంచాయతీలో శానిటేషన్, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రిషియన్లు, డ్రైవర్లు, కారోబార్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లుగా పంచాయతీ సిబ్బంది గత 20-30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు. వేలాది మంది జనాభాకు అనునిత్యం



అందుబాటులో ఉంటూ పంచాయతీల పరిధిలోని వార్డులు, పాఠశాలల పరిసర ప్రాంతాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిసరాలు, గ్రామంలోని ప్రజలకు పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజ్, నర్సరీలు, పల్లె పకృతి వనాలు తదితర పనులు చేస్తూ గ్రామాలలో ప్రజలకు ఎలాంటి అంటు రోగాలు, సీజనల్ వ్యాధులు రాకుండా సేవలం దిస్తున్నారు అన్నారు. ఏళ్ళ తరబడి పనిచేసినా వీరికి పనికి భద్రత, పర్మినెంట్, కనీస వేతనాలు, పి.ఎఫ్, ఇ.ఎస్.ఐ, ప్రమాద బీమా లాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఏవీ అమలు కావడం లేదు అన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వెనక్కి కొట్టేందుకు, భారత రాజ్యాంగం కల్పించిన ప్రాధమిక హక్కులను రక్షించుకొనేందుకు కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లు, అసోసియేషన్లు 2025 మే 20న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె చేయాలని నిర్ణయించాయి. ఈ సార్వత్రిక సమ్మను జిల్లాలోని కార్మికవర్గం మే 20న జరిగే సమ్మెకు సమాయత్తం కావాలని, సంఘటిత, అసంఘటి తరంగ కార్మికులు, ప్రభుత్వరంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులందరూ ఈ సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పులి మల్లేశం, జిల్లా నాయకులు రాజన్న, రాజేందర్, సత్తయ్య, రాజు,దెవయ్య,జోగవ్వ, అంజయ్య,రాద,భుమన్న, రామయ్య, కోమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పాటుపడాలి

### - విశ్రాంత ఎంఈవో మద్దెల నారాయణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని విశ్రాంత ఎంఈవో మద్దెల నారాయణ అన్నారు. ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జగిత్యాల బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు, నల్ల శ్యామ్ నిర్వహణలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి రిటైర్డ్ ఏంఈవో మద్దెల నారాయణ ముఖ్య అతిథిగా పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబాసాహెబ్ అని కూడా పిలువబడే డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్, ప్రఖ్యాత భారతీయ న్యాయవేత్త, ఆర్థికవేత్త, సామాజిక సంస్కర్త, రాజకీయవేత్త అని కొనియాడారు. భారత దేశ రాజ్యాంగాన్ని రూపొందించిన కమిటీకి అధ్యక్షత వహించడం దేశానికి మొట్టమొదటి న్యాయ  న్యాయ మంత్రిగా పనిచేసినందుకు ఆయన బాగా ప్రసిద్ధి చెందారని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అంబేద్కరిస్ట్ నక్క విజయ్,మాల మహానాడు ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు చిత్తారి ప్రభాకర్, బొల్లం ప్రభాకర్, చింతకుంట్ల గంగాధర్, శేర్ల రమేష్, మ్యాదరి రమేష్, యూత్ అధ్యక్షులు నర్ర రాజేందర్, సీనియర్ అంబేద్కర్ వాది దాసరి లక్ష్మణ్, నల్ల విజయ్, బిసి నాయకుడు జీకూరి శ్రీహరి కొడిపెల్లి సురేష్, బొల్లమల్ల పూర్ణచందర్, మోదిగాం మధు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా చట్టాలపై అవగాహన సదస్సు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షుడు,న్యాయవాది  హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన అవగాహన సదస్సులో 16 మంది వివిధ రంగాలకు చెందిన విశిష్ట మహిళలను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా హరి ఆశోక్ కుమార్ పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల నిరోధక చట్టం,గృహ హింస, కార్యాలయాల్లో,కంపెనీల్లో పని చేస్తున్న మహిళా ఉద్యోగినులు ఎవరైనా వేధింపులకు గురైతే ధైర్యంగా  జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేధింపుల నిరోధక కమిటీకి ఫిర్యాదు చేయాలన్నారు. నిందితులకు  రూ.50 వేల జరిమానా తో  పాటు పదోన్నతులు నిలిపి వేయడం, సస్పెన్షన్, కు కమిటీ సిఫార్సు చేస్తే జిల్లా అధికారి అమలు చేస్తారన్నా రు.బాధిత మహిళ క్రిమినల్ కేసు పెట్టాలని కోరితే ఆమెకు అధికారులు పూర్తిగా సహకరించాలన్నారు.ఈ సదస్సులో రిటైర్డ్ తహశీల్దార్ పి.సి.హన్మ ంత్ రెడ్డి,శ్రావణి సంస్థ అధ్యక్షుడు దిండిగాల విఠల్, మహిళా సంఘాల జేఏసీ  జిల్లా నేతలు కస్తూరి శ్రీమంజరి, గంగం జలజ,సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మీ, బైరి రాధ,విజయ,తదితరులు పాల్గొన్నారు.

### వాల్మీకి ఆవాసంలో ఘనంగా

## సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



సేవా భారతి ఆధ్వర్యంలో జగిత్యాలలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాసంలో ఆదివారం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. గ్రామీణ, నిరుపేద, నిరక్షరాస్య కుటుంబాలకు చెందిన బాలురకు క్రమశిక్షణతో కూడిన విద్య, వసతిని ఉచితంగా అందిస్తున్న వాల్మీకి ఆవాసంలో ప్రతి సంవత్సరం వేసవి సెలవుల ప్రారంభంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. సమాజంలో సామాజిక సమరసత ను పెంపొందించడంలో భాగంగా ఆవాస విద్యార్థుల బంధువులు, సమాజంలోని ఇతర ప్రముఖులంతా కలిసి సామూహికంగా సత్యనారాయణ స్వామి వ్రతాలను నిర్వహించుకుంటారు. ఈ వ్రతాలలో సుమారు 200 కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రచారక్ లోకేష్ జీ మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి గొప్పదైన సనాత ధర్మాన్ని, కుటుంబ విలువలను కాపాడుకోవాలని కోరారు. ఈ సందర్భంగా వాల్మీకి ఆవాస వెబ్ సైట్ ను ఆవిష్కరించారు. అనంతరం స్వామివారి అన్న ప్రసాదము గా సామూహిక భోజనం ఏర్పాటు చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ఇతర ప్రముఖులు దర్శించుకొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆవాస అధ్యక్షులు జిడిగే పురుషోత్తం, డా. భీమనాతిని శంకర్, సభ్యులు లక్ష్మారెడ్డి, సంపూర్ణ చారి, మధుకర్, కైలాసం,సురేష్,శ్రీనివాస్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గ్రామంలో శ్రీ వెంకటేశ్వర ఆర్థో & జనరల్ హాస్పిటల్, ముంబాయి హాస్పిటల్ జగిత్యాల ఆధ్వర్యంలో డాక్టర్ టి.విజయ రెడ్డి ఎముకల వైద్యులు గ్రామపంచాయతీ వద్ద ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఆరోగ్య సూచనలు సలహాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజామాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్,తాజమాజి రాయకల్ మండల వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రావు,పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, నాయకులుగుర్రం మహేందర్ గౌడ్, మంగలరపు లక్ష్మీనారాయణ, గ్రామ వైద్యులు జలందర్,ప్రసాద్,రాజేశం,మండల కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి,రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సూర్య -కోరుట్ల**




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగు దేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణంలో తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో  75 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా  కేక్ కట్ చేసి స్వీట్లు , పండ్లు పంపిణీ చేశారు అనంతరంప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ టిడిపి అధినేత ఏపీ ముఖ్యమంత్రి బాబు  నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తూ, తెలంగాణ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన తెలుగుదేశం పార్టీ అని, బాబు దూరదృష్టితో  రూపొందించిన ఈ పాలన తెలంగాణ అభివృద్ధికి బాటలు వేసింది. ఎన్నో సంక్షేమ కార్యక్ర మాలు ఇప్పటికీ గుండెల్లో నాటుకొని, చంద్రబాబు నాయుడు  నాయక త్వంలో హైదరాబాద్ అంతర్జాతీయ ఐటి కేంద్రంగా అభివృద్ధి చెందిందని ,హైటెక్ సిటీ సైబర్ టవర్స్, నిర్మాణం ద్వారా లక్షలాది యువతకు ఉపాధి అవకాశాలు ,అలాగే మైక్రోసాఫ్ట్, ఇన్ఫోసిస్ ,విప్రో వంటి అంతర్జాతీయ కంపెనీలు హైదరాబాద్లో స్థిరపడ్డాయని ఈ అభివృద్ధికి తెలంగాణ కాకుండా వేరే రాష్ట్రాల నుంచి ఉన్న అందరి యువతకు కొత్త ఆశలను కలలను అందించి కొన్ని వేల లక్షల మందికి ఐటి రంగంలో ఉపాధి పొందాలని హైదరాబాద్లో బిజినెస్ స్కూల్స్ ఏర్పాటు చేయడం దీనివల్ల కొన్ని లక్షల మందికి లాభం చేకూరిందని ,అలాగే మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, జన్మభూమి కార్యక్రమం, బీసీల రిజర్వేషన్స్, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, స్కాలర్షిప్లు, ఎస్సీ ,ఎస్టీ ఆర్థిక సహాయం, మహిళల డ్వాక్రా గ్రూపులు ఏర్పాటు చేసి కొన్ని లక్షల మందికి అభివృద్ధి చెందే అవకాశం ఇచ్చారని ప్రవీణ్ కుమార్ మాట్లాడారు .అదేవిధంగా రైతులకు అన్ని విధాలుగా  గిట్టుబాటు ధరలు కల్పించి రైతులను అన్ని విధాలుగా ఆదుకున్నారని, అలాగే మళ్లీ రానున్నది నిశ్శబ్ద విప్లవమని తెలంగాణలో మళ్లీ టీడీపీ జెండా ఎగరవేయడం ఖాయమని ప్రవీణ్ కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గజ్జెల్లి రాజు, గణేష్ ,మారుతి ,పాతర్ల విజయకుమార్, సిహెచ్ నర్సింగ్గం మహదేవ్ ,గంగులు, ఎండి సుల్తాన్, రఫీ యుద్దీన్ ,మహిళా నాయకురాలు మల్లీశ్వరి ,శాంతవ్వ కళ్యాణి, శైలజ, పద్మ, రాణి, విజయలక్ష్మి, జ్యోతి, దివ్య, సోనీ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట

**సూర్య,రాయికల్**



రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం గౌడ సంఘ ం ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.మహిళలు బెల్లపు అన్నం ను నైవేద్యంగా వండుకొని, బోనం నెత్తిపై పెట్టుకుని,డప్పు చప్పుళ్ల మధ్య,పురవీధుల గుండా వెళ్లి ఎల్లమ్మ తల్లికి మా పిల్లలు,మా కుటుంబాలు బాగుండాలని మొక్కుకొని కొబ్బరికాయలు కొట్టి,ఒడి బియ్యం పోసి, కుడుకలు, కనుములతో మొక్కు లు సమర్పించారు. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజే శారు. పుట్ట ఎల్లమ్మ విగ్రహ దాత ఉత్కం సాయ గౌడ్ రాధా దంపతులకు గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్,ఉపాధ్యక్షులు కోటగిరి రాజేశం గౌడ్, క్యాషియర్ అనుపురం రాజా రమేష్ గౌడ్,కార్యవర్గ సభ్యులు,గౌడ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య మల్లాపూర్**

మండలంలోని గొర్రెపల్లి గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి పద్మావతి అమ్మవారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని ఆదివారం అంగరంగవైభవంగా నిర్వహించారు. కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నదాత మ్యాథరి శ్రీను ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బాస రాజరెడ్డి, వైస్ చైర్మన్ సంజీవ్, కంచి రాజు, పన్నాల రవి, సుద్దాల సంతోష్, లింగారెడ్డి గ్రామ యువకులు పాల్గొన్నారు.

# యువత చెడు వైపు నడువద్దు

## - ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ
## - స్టాప్ బెట్టింగ్ సేవ్ లైఫ్" 2k రన్ ప్రారంభించిన నాయకులు

**సూర్య కరీంనగర్**



యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గుర్రం వాసు, ప్రధాన కార్యదర్శి తాళ్లపెల్లి శ్రీకాంత్ ఆధ్వర్యంలో సే నో టూ బెట్టింగ్ సేవ్ లైఫ్ అనే నినాదంతో నిర్వహించిన 2k రన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ,సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి, కరీంనగర్ అసెంబ్లీ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డితో కలిసి జెండా ఊపి ప్రారంబించారు. ఈ రన్ నగరంలోని మార్క్ ఫెడ్ గ్రౌండ్ నుండి తెలంగాణ చౌక్ వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో చాలా మంది యువకులు ఆన్ లైన్ బెట్టింగ్‌కి బలై ప్రాణాలు పోగొట్టుకోవడం తీవ్రమైన బాధ గురి చేసిందన్నారు. మన సమాజంలో బెట్టింగ్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యసనంగా మారింది. ఇది మనిషిని ఆర్థికంగా, మానసికంగా, కుటుంబ సంబంధాల పరంగా నాశనం చేస్తుంది అన్నారు. చిన్న సరదాగా మొదలైన పందెం చివరికి తీవ్రమైన వ్యసనంగా మారి, జీవితాన్ని చీల్చేస్తుందన్నారు.సుడా చైర్మన్ మాట్లాడుతూ బెట్టింగ్ వల్ల వస్తున్న దుష్పరిణామాలు ఎన్నో ఉన్నాయని నష్టపోయిన డబ్బును తిరిగి సంపాదించాలనే ఆశతో వ్యక్తి మరింత లోతుగా పందెంలో చిక్కుకుంటాదన్నారు ఇలాగే కొన్ని కుటుంబాలు విడిపోవడం, ఆత్మహత్యలకు దారితీసే ఘటనలు కూడా జరుగుతున్నాయి అన్నారు.పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ బెట్టింగ్ అనేది శాశ్వతమైన విజయాన్ని ఇవ్వదు అన్నారు. ఇది తాత్కాలికమైన మోహం మాత్రమే అని యువత తమ విలువైన సమయాన్ని, శక్తిని ఇలా నాశనం చేయకుండా, చదువులో, కెరీర్‌లో, సృజనాత్మకతలో వినియోగించాలి అని అన్నారు. ప్రభుత్వం బెట్టింగ్ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటుంది అని అన్నారు. నాయకులు అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా తల్లిదండ్రులు వారి పిల్లల పట్ల అవగాహన పెంచుకొని, బెట్టింగ్ వ్యసనానికి దూరంగా ఉండెలా చూసుకోవాలన్నారు. "పందెం ఒక వ్యసనం, దానిని వద్దనండి" అనే సందేశాన్ని అందరం వ్యాపింపజేయాలి అని కోరారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం బెట్టింగ్ మహమ్మారి మీద సిట్ వేయడం గొప్ప విషయమన్నారు. యువత ఉద్యోగాలకు ప్రిపేర్ కావాలని యువ వికాసం లాంటి ప్రభుత్వ పతకాలను సరిగా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. సిఎం రేవంత్ రెడ్డి బెట్టింగ్, డ్రగ్స్ లాంటి మహమ్మారి ల మీద చేపడుతున్న కఠిన నిర్ణయాల స్ఫూర్తితో యువతని చెడు నుండి పక్కకు మరల్చేందుకు వాటి వల్ల జరిగే నష్టాల మీద అవగాహన కల్పించడం కోసం 2k రన్ అనే సామాజిక కార్యక్రమం చేపట్టిన కరీంనగర్ యువజన కాంగ్రెస్ ప్రతినిధులను అతిథులు అందరూ అభినందించారు. అలాగే ఈ 2k రన్ లో మొదటి బహుమతి గెలుచుకున్న వినయ్‌కి 10,000 రూపాయలు నగదు, రెండవ బహుమతి గెలుచుకున్న రణధీంకు 5000, మూడవ బహుమతి గెలుచుకున్న సంజీవ్‌కి 3000 రూపాయలు నగదులి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్ కూడా అందచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కిమ్ ఫహద్, ప్రధాన కార్యదర్శి బత్తిని విష్ణు,అజీమ్,కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిల్, మనకొండూరు అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ తోర్తి అరవింద్, కరీంనగర్ టౌన్ ఉపాధ్యక్షులు బుర్ర రాహుల్, బండి శరణ్య, మానకొండూర్ మండల ఉపాధ్యక్షులు ముక్కెర సతీష్, నాయకులు కేశవ్, మహేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఎస్ఎఫ్ఐ మోడల్ నీట్ పరీక్ష నిర్వహించడం అభినందనీయం

## - శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి

**సూర్య కరీంనగర్ టౌన్**



భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మోడల్ నీట్ పరీక్ష ఆదివారం జిల్లా వ్యాప్తంగా మొదలు కావడం జరిగింది. క్రిస్టియన్ కాలనీలోని శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో ప్రశ్నపత్రాన్ని శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి, డీన్ జగన్ మోహన్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ ముద్దసాని రమేష్ రెడ్డి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం మోడల్ నీట్ పరీక్షను నిర్వహించడం అభినందనీయమని, ఇది విద్యార్థులకు ఉపయోగకరమని ఆయన అన్నారు. విద్యార్థులు రాబోయే నీట్ పరీక్షలో మంచి ప్రతిభ సాధించే విధంగా ఈ మోడల్ నీట్ పరీక్ష విద్యార్థులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. మెడికల్ విద్యలో విద్యార్థులు చాలా ఆసక్తితో చదువుతూ ఉన్నారని, వారు అనుకున్న లక్ష్యాలను చేరుకునే విధంగా విద్యార్థులు ముందుకు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఏమాత్రం కూడా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలో మంచి ప్రతిభ చూపిస్తూ వారి కలలను సాకారం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మోడల్ నీ పరీక్ష ప్రశ్నాపత్రం చాలా బాగుందని విద్యార్థులకు ఉపయోగపడే విధంగా ఇట్లాంటి కార్యక్రమాలు నిర్వహించడం మంచి పరిణామం అని దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని విద్యార్థులు అగ్ర స్థానంలో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి గట్టు ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, అక్షయ్, సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రంలో ధాన్యం అమ్మి మద్దతు ధర పొందండి

### - మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్

**సూర్య,చొప్పదండి**



చొప్పదండి మండలంలోని కాట్న పల్లి, సాంబయ్యపల్లె, గుమ్లాపూర్, మంగళపల్లి గ్రామాల్లో ఐకెపి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ఆందోళన చెందవద్దని చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేం దర్,మార్కెట్ డైరెక్టర్లు చుప్ప శ్రీనివాస్,కొత్తపల్లి నవీన్,నాయకులు గాజంగి రాములు,కట్టెకోల లక్ష్మణ్, బత్తుల లక్ష్మీనారాయణ,బండారి ఆంజనేయులు, కట్టెకోల శ్రీనివాస్, లింగంపల్లి మల్లయ్య,కోలపురి శ్రీకాంత్,పెరుక శ్రీనివాస్, కాల్వ అనిల్,లింగంపల్లి దేవదాస్,ఉదారం వేణు,మాచర్ల జగన్,వెల్మ కృష్ణారెడ్డి, చీకటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## హాకీ చాంపియన్ హమీద్ లెవెన్ హాకీ టీం

**సూర్య కరీంనగర్**



స్థానిక డాక్టర్ అంబేద్కర్ స్టేడియంలో ఆదివారం ఉదయం జరిగిన ఆహ్వా నిత హాకీ చాంపియన్షిప్‌లో హమీద్ లెవెన్ హాకీ ఫిట్నెస్ క్లబ్ టీం ఛాంపియ న్షిప్ 2-4 గోల్స్‌తో సందీప్ టీంపై గెలుపొందినట్టుగా పోటీల నిర్వహణ కార్యదర్శి తారిఖ్ అలీ తెలిపారు.ఈనెల 18 నుండి నేటి వరకు ఆహ్వానిత హాకీ ఫైవ్ ఏ సైడ్ ఓపెన్ టోర్నమెంట్ నిర్వహించగా ఇట్టి పోటీలలో ఐదు టీములు పాల్గొన్నట్లుగా తెలిపారు ఇట్టి ఫైనల్స్‌ను హాకీ సంఘం అధ్యక్షుడు సర్దార్ రవీందర్ సింగ్, ఎస్సై భాస్కర్ రెడ్డి ప్రారంభించగా గెలుపొందిన టీంలకు ఎక్స్ కౌన్సిలర్ మాజీద్ హుస్సేన్ బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో హర్దీ సింగ్, సందీప్ సింగ్,అనిల్ కుమార్,అజీమ్ కిరుపాల్ సింగ్,అన్వర్ హుస్సేన్, గోపాల్, మహేష్,రాజు,పింకు,వహీద్,ఫారుక్ పాల్గొన్నట్లు వారు తెలిపారు.

## ఇంటింటికి బొట్టు పెట్టి ఆహ్వానిస్తున్న బిఆర్ఎస్ మహిళా నాయకులు

**సూర్య కరీంనగర్ టౌన్**



బిఆర్ఎస్ రజతోత్సవ సంబరాలలో భాగంగా ఈనెల 27వ తేదీన ఎల్కతుర్తి వరంగల్‌లో జరిగే బహిరంగ సభకు ఆహ్వానిస్తూ కిసాన్ నగర్ బి.ఆర్.ఎస్ మహిళా నాయకులు సుల్తానా, సావనపల్లి నారాయణమ్మ, సిరిపురం లావణ్యలు ఇంటింటికి తిరిగి బొట్టు పెట్టి ఆహ్వానిస్తూ డివిజన్లో తిరగడం జరిగినది.

## ప్రజావాణి రద్దు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కలెక్టరేట్లో సోమవారం (21.04.2025) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భూభారతి కొత్త ఆర్ఓఆర్ రెవిన్యూ చట్టం అమలు నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా ప్రజలకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నందున, అధికారులంతా ఆ సదస్సులకు హాజరు కావలసిన ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని విజ్ఞప్తి చేశారు.

## అనారోగ్యంతో అంగన్వాడి టీచర్ సంధ్య మృతి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని కుమ్మరి వాడ అంగన్వాడి కేంద్రంలో టీచరుగా పనిచేసే గన్నారపు సంధ్య(34) ఆదివారం అనారోగ్యంతో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అనారోగ్యానికి గురైన ఆమె హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. మృతురాలికి భర్త, ఇద్దరు పిల్లలు కలరు.సంధ్య మృతి పట్ల హుజురాబాద్ సిడిపిఓ సుగుణ,సూపర్వైజర్లు పద్మ, రాజశ్రీ,శిరీష, రమాదేవి, స్వరూప టీచర్‌లు సుకన్య, శ్రీలత, జ్యోతి శ్యామలలు సంతాపం వ్యక్తం చేశారు.

## ప్రమాద బీమా చెక్కు అందజేత

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని మల్లారెడ్డి పల్లి గ్రామానికి చెందిన గోస్కుల కుమార్(45) ఇటీవల చేపల వేటకు వెళ్లి గ్రామ సమీపంలో ఉన్న వాగులో పడి మరణించాడు. కాగా ఇతను వీణవంక మండలంలోని ఎస్.బి.ఐ బ్యాంకులో వెయ్యి రూపాయల యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ చేసుకున్నారు. అతనికి నామినీగా తన భార్య గోస్కుల స్వప్నకి 20 లక్షల గల చెక్కును ఎస్.బి.ఐ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్ గట్ల, సిఎస్ఎం కిరణ్ రెడ్డిలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాహుల్, అవినాష్, హేమంత్, బిడిఎం శ్రీనివాస్, వేణు, శ్రీకాంత్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి "ఉపాధి సామాజిక ఆడిట్" సమావేశాలు

**సూర్య రామడుగు**

రామడుగు మండలంలో నేటి నుండి ఉపాధి హామీ పథకం పై సామాజిక ఆడిట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు. ఈ నెల 21న వెదిర, పందికుంటపల్లి, వెలిచాల, చిప్పకుర్తి, గుండి, కోరుటపల్లి, రంగసాయిపల్లి, తిరుమలాపూర్, శ్రీరాములపల్లి, కొక్కెరకుంట, రుద్రారం, 23న గోపాలరావుపేట, 24న దేశరాజుపల్లి, దత్తోజిపల్లి, రామడుగు, షానగర్, వెంకట్రావుపల్లి, కిష్టాపూర్, మోతే, గోలి రామయ్యపల్లి, రామచంద్రాపూర్, వన్నారం, లక్ష్మీపూర్ ఆయా గ్రామ పంచాయతీలలో ఉదయం 10 గంటలకు సామాజిక ఆడిట్ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు.ఈ సమావేశానికి గ్రామస్తులు అందరూ హాజరు కావాలని ఆమె తెలిపారు.

## బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలి

**సూర్య కొత్తపల్లి**

తెలంగాణ రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లను రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టింది అని కేంద్ర ప్రభుత్వం కూడా తక్షణమే పూర్తిస్థాయిలో వాటి అమలుకు చర్యలు తీసుకోవాలని బీసీ రాజ్యాధికార సమితి ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బీసీల రిజర్వేషన్ల పట్ల కాలయాపన చేయకుండా బీసీలకు న్యాయం జరిగే విధంగా రిజర్వేషన్లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బీసీ రాజ్యాధికార సమితి నాయకులు రాకేష్, మల్లేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.


# కలెక్టర్ ఆర్డర్ బేఖాతర్ !

**సూర్య - పెద్దపల్లి రూరల్**

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పని తీరు, అవినీతి పై ప్రజల నుండి అనేక ఫిర్యాదులు, ఆరోపణలు వస్తున్న విషయం తెలిసిందే. దీని పై కలెక్టర్ స్పందించి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ను జిల్లా కలెక్టర్ ఆవరణ దగ్గరకు మార్చాలని 6 నెలల క్రితం (ఆర్డర్ కాపీ) మెమో జారీ చేశారు. కార్యాలయంలో మధ్యవర్తుల జోక్యం ఎక్కువ అయి అవినీతి జరుగుతుందని , కలెక్టరేట్ దగ్గరకు వస్తే కొంత మెరుగు పడుతుందని ఆదేశించారు. కాని కలెక్టరేట్ దగ్గరకు వస్తే వారి కార్యకలాపాలు జరగవని పెద్దపల్లి పట్టణం లోని కూనారం రోడ్డు సమీపంలో లోని అద్దె భవనంకు మార్చేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. దీని వల్ల ఎవరికి ప్రయోజనం ఏమిటో అర్థం కావడం లేదు. ప్రస్తుతం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం శాంతి నగర్ వద్ద ఉంది.

**- ప్రజలకు రవాణా ఇబ్బందులే...**

కూనారంకు వెళ్లే రోడ్డు సమీపంలోకి రావటం వల్ల ప్రజల రవాణా కోసం ఇబ్బందులు




పడాల్సిందేనా? దీనికంటే ప్రస్తుతం ఉన్న శాంతినగర్ లోనే కార్యాలయాన్ని కొనసాగిస్తే మేలు. ఇక్కడకు రావాలంటే బస్టాండ్, రైల్వే స్టేషన్ లు దగ్గరగా ఉంటాయి. కూనారం రోడ్లోని మొదటి అంతస్తులో చూసినట్టు సమాచారం. అట్టి భవనం వలన ప్రజలకు, వృద్ధులకు, వికలాంగులకు ఎక్కి రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ఇబ్బందిగా ఉంటుంది. కూనారం కు వెళ్లే దారిలోకి మార్చే బదులు ఇక్కడే కొనసాగిస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

**- ప్రభుత్వంకు ఖర్చు అదనంగా భారం....**

ప్రస్తుతం శాంతినగర్ లో ఉన్న సబ్ రిజిస్ట్రర్ కార్యాలయాన్ని కూనారం రోడ్డు సమీపంలోకి మార్చడం వల్ల ప్రభుత్వంకు అదనంగా భారం పడనుంది. ఇక్కడ ఉన్న సామాగ్రి పనిచేయకపోవడం అలాగే కొత్త సామాగ్రి తయారు చేయాలంటే ఖర్చుతో కూడుకున్న పని. అలాగే అద్దె భారం కూడా పెరగనుంది.

**- మరీ ఎవరి మేలు కోసం !**

మామూలుగా ఏ కార్యాలయం మార్చాలంటే పై అధికారుల సూచన లు పాటిస్తారు. స్వయంగా కలెక్టర్ సమీకృత కలెక్టరేట్ సముదాయం దగ్గరకు మార్చాలని మెమో జారీ చేశారు. కానీ ఇక్కడకు వస్తె చిన్న సంఘటనకు కలెక్టర్ ను కలిసే అవకాశాలు ఉన్నాయి. అలాగే మధ్యవర్తుల జోక్యం కూడా ఉండదు. దీనితో ఇక్కడకు రాకుండా దూరంగా ఉండాలని కూనారం కు వెళ్లే దారిలోకి మార్చేందుకు ప్రయత్నం చేస్తున్నారు. దీనివలన ఎవరికి మేలు కలుగుతుందని భిన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

# రైతుకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

## - గత బిఆర్ఎస్ పాలనలో రైతు దోపిడీకి గురైండు

## - పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సుడా ఛైర్మన్ నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**

పలు వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ప్రారంభించారు.మొదట తీగలగుట్టపల్లి లోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి అనంతరం కరీంనగర్ వ్యవసాయ మార్కెట్ లో ప్రాంభించి తర్వాత చామన్ పల్లి లో,దుబ్బపల్లి లో ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్లప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తుందని గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులు దోపిడీకి గురయ్యారని క్వింటాలుకు 5 నుండి 10 కిలోలు



దోచుకున్నారని అప్పుడు దోచుకున్న వారే ఇప్పుడు నీతులు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం సన్నాలకు 500 బోనస్ ఇచ్చి రైతులకు అండగా నిలిచిందని,రుణ మాఫీ చేసి చూపించిందని రైతు భరోసా ఇచ్చిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ కార్యక్రమాలలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,మూల రవీందర్ రెడ్డి,ఆకారపు భాస్కర్ రెడ్డి,గుండాటి శ్రీనివాస్ రెడ్డి,కాశెట్టిశ్రీనివాస్,శ్యామ్ సుందర్ రెడ్డి కొలగానిఅనిల్,కొలగాని శ్రీనివాస్,అట్లేపు వేణు,కిరణ్ రెడ్డి,ప్రశాంత్ రెడ్డి, దీకొండ శంకరయ్య,జగ్గని కనుకయ్య,సిపి మమత, పెద్దిగారితిరుపతి,కాంపెల్లి కీర్తి కుమార్, గంగుల దిలీప్,లింగంపల్లి మంగ,బుర్ర గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం పోసేందుకు అదనపు స్థలం కోసం రైతుల విన్నపం

## - ఇంటిగ్రెటెడ్ మార్కెట్ స్థలం ఇప్పించిన ఎమ్మెల్యే సత్యం

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి వ్యవసాయ మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులు తీసుకొచ్చిన వడ్ల కుప్పలతో నిండిపోయింది. అదనపు స్థలం కోసం పక్కనే ఉన్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్టులో ఉన్న ఖాళీ స్థలాన్ని తాత్కాలికంగా వాడుకోవడానికి ఇప్పించాలని మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో రైతులు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకెళ్లారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో ఫోన్లో మాట్లాడి రైతుల సౌకర్యార్థం స్థలం కేటాయించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు మార్కెట్ చైర్మన్,పాలకవర్గ సభ్యులతో మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆ స్థలాన్ని పరిశీలించి రైతుల సౌకర్యార్థం నియోగంలోకి తీసుకొచ్చారు. అడిగిన వెంటనే అదనపు స్థలం కేటాయించిన ఎమ్మెల్యే, మార్కెట్ చైర్మన్ లకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు,కొండగట్టు ఉత్సవ కమిటీ ఛైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం



చందు, మార్కెట్ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, సొసైటీ కార్యదర్శి తిరుపతి రెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, కడారి శంకర్, గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, పెరుమాండ్ల రవి, ఈర్ల స్వామి, పత్తిపాక నరేశ్, పెద్ది రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కారు ఢీకొన్న ప్రమాదంలో మూడేళ్ల బాలుడు మృతి

**సూర్య-గోదావరిఖని:**

పట్టణంలోని గంగా నగర లో రోడ్డుపైకి వచ్చిన బాలున్ని ఆదివారం ఓ కారు అతివేగంగా వచ్చి ఢీకొనడంతో మూడేళ్ల బాలుడు మృతి చెందాడు. వివరాలు లోకి వెళ్తే ఉదయం 10:30 నిమిషాలకు పులిపాక శివరాజ్ కుమార్ అనే మూడేళ్ల బాలుడు ఆడుకుంటున్న క్రమంలో ఇంటి ముందు గల రోడ్డు పైకి రాగా అదే సమయంలో అతివేగంగా ఓ కారు వచ్చి ఢీ కొట్టింది. తీవ్ర గాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లిన ఆ బాలుడిని వెంటనే కుటుంబ సభ్యులు, స్థానికులు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా డాక్టర్లు పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు. బాలుడు తండ్రి పులిపాక రమేష్ ఫిర్యాదు మేరకు గోదావరిఖని వన్ టౌన్ పోలీసులు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నారు. ప్రమాదానికి కారణమైన కారు, కారు నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.







# రాజన్న సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు

**సూర్య, వేములవాడ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దంపతులు పెళ్ళి రోజు పురస్కరించుకొని ఆదివారం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయాన్ని ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అర్చకులు స్వస్తితో ఘన స్వాగతం పలికారు. అనంతరం వారు రాజరాజేశ్వర స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారిని ఆలయ అర్చకులు ఆశీర్వదించగా, ఏఈఓ బ్రాహ్మన్నగారి శ్రీనివాస్ స్వామి వారి శేష వస్త్రం,లడ్డు ప్రసాదాలు అందజేశారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**సూర్య - మానకొండూర్ :**

రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి మద్దతు ధర పొందాలని మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మానకొండూరు మండలంలోని జగ్గయ్యపల్లి గ్రామంలో హకా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల అభివృద్ధి కొరకు నిరంతరం కృషి చేస్తుందన్నారు. ధాన్యం సేకరణలో మహిళల భాగస్వామ్యాన్ని మరింత పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో 40శాతానికి పైగా మహిళలకు కేటాయించారని అందుకుగాను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.రైతులకు రెండు లక్షల వరకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. ఏ గ్రేడ్ రకానికి 2320/- రూపాయలు బి గ్రేడ్ కు రూ 2,300/- మద్దతు ధర తెలుస్తున్నట్లు తెలిపారు. సన్నాలకు 500 రూపాయలు బోనస్ ఇవ్వడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మద్రి ఓదెలు,వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,హాక జిల్లా అధికారి క్రిష్టయ్య,మండల పార్టీ అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి,నాయకులు దులం దేవేంద్ర, పొకాల వందన రెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్,రేమిడి శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఎంపిటిసి ఎర్రవేణి రామాంజనేయులు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి,తదితరులు ఉన్నారు..

# తాళం వేసిన ఇంట్లో దొంగతనం..

## - భారీగా బంగారం,వెండి నగలు, నగదు చోరీ..

**సూర్య, గంభీరావుపేట**

తాళం వేసిన ఇంట్లో రాత్రి దొంగలు పడి భారీగా బంగారం వెండి నగదు అపహరించుకుపోయిన ఘటన గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. వివరాలు ఇలా... గంభీరావుపేట మండలం కోలమద్ది గ్రామానికి కూడెల్లి లింబయ్య గత పది రోజుల నుండి ఇంటికి తాళం వేసి తన భార్య శాంతవ్వ అనారోగ్యానికి గురి కావడంతో ఒంటిమామిడి ఆర్విఎం హాస్పిటల్ లో చికిత్స పొందుతుంది. ఇదే అదునుగా భావించిన దొంగలు ఇంటి తాళం పగలగొట్టి ఇంట్లోకి ప్రవేశించి బీరువాలో ఉన్న 5 తులాల బంగారం, 100 తులాల వెండి, రూ. 1 లక్ష రూపాయల నగదు అపహరించుకుపోయారు. ఇంటి తాళాలు పగలగొట్టి ఉన్నాయని పక్కింటి వారు ఫోన్ చేసి లింబయ్యకు చెప్పడంతో బాధితుడు కూడెల్లి లింబయ్య ఇంటికి వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు చోరీ జరిగిన తీరును పరిశీలించి క్లూస్ టీమ్ తో ఆధారాలు సేకరించారు.

# రాజన్న ఆలయ విస్తీర్ణంలో దర్గాను భాగం చేయాలి

## - బీజేపీ నాయకులు రేగుల సంతోష్ బాబు

**సూర్య, వేములవాడ**

రాజన్న ఆలయ విస్తీర్ణంలో దర్గాను భాగం చేయాలని వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ కమిటీ చైర్మన్‌కు బీజేపీ నాయకులు రేగుల సంతోష్ బాబు మీడియా ద్వారా విన్నపం చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దాదాపుగా 400 కోట్ల రూపాయలతో దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయం వేములవాడ దేవాలయాన్ని అభివృద్ధి చేయడానికి సిద్ధపడిన నేపథ్యంలో, అభివృద్ధిలో భాగంగా దేవాలయం అంతర్ ప్రాంగణంలో కొన్ని కట్టడాలను తొలగించి దేవాలయ ప్రాంగణ విస్తరణ అనంతరం తిరిగి పునప్రతిష్ట చేయడం జరుగుతుందని, కానీస్థల పురాణం శాసనాల ప్రకారం వేద పండితులు నియమ నిష్ఠలతో యజ్ఞ హెూమాలతో వేదమంత్రోచరణతో దేవాలయాన్ని చాళక్యుల కాలంలో దేవాలయం నిర్మించి స్వామి వారి ప్రాణ ప్రతిష్ట చేయడం జరిగిందని



గుర్తు చేశారు. ఇంతటి వైభవోపేతమైన దేవాలయానికి నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారని, రాను రాను స్వామివారిని నమ్మకంతో లక్షలాదిమంది భక్తులు దర్శించుకునే అవకాశం ఉన్నందున దేవాలయ విస్తీర్ణం పెంచుతున్నప్పుడు ఆ దేవాలయంలో అంతర్ ప్రకారాలను కొన్ని నిర్మాణాలను తొలగిస్తున్నప్పుడు ఒక దురుద్దేశంతో కోట్లాది మంది హిందువులు పూజించే ఆ పరమశివునికి ప్రతిరూపమైన లింగాన్ని అపవిత్రం చేసిన వ్యక్తి యొక్క దర్గాను కూడా విస్తీర్ణంలో భాగంగా తొలగించి, తిరిగి దేవాలయ విస్తరణ అనంతరం నిర్మించుకోవాలని, లేదా ఆలయం బయట రెండు మూడు గంటల స్థలం కేటాయించి, ఆ దర్గా నిర్వహణ జరుపుకునే విధంగా, ఆ దర్గా నిర్వహణ చేసుకునే కుటుంబానికి సూచన చేయవలసిందిగా కోరారు. ఆ దర్గాలో ఉన్న సమాధి వద్ద చాలా సందర్భాల్లో మాంసాహారం నైవేద్యం సమర్పించే ఆచారం ఉంది కనుక దానివల్ల దేవాలయ పవిత్రత దెబ్బతింటుందని, దీనిపై ప్రభుత్వం వెంటనే ఆలోచించ చేయాలని, దేవాలయ అభివృద్ధికి నిర్మోహమాటంగా సహకరించే కోట్లాది హిందువుల మనోభావాలను గౌరవించాలని తెలిపారు. కేవలం దేవాలయం పట్ల వివక్షత చూపకుండా అభివృద్ధిలో భాగంగా దర్గాను కూడా తరలించి, దేవాలయం మరింత విస్తరణ చేసి హిందువుల మనోభావాలను గౌరవించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# ఉల్లాసంగా... ఉత్సాహంగా పాఠశాల వార్షిక వేడుకలు

## - పూర్వ విద్యార్థి ఉద్యోగస్తులకు ఘన సన్మానం

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని రామాజీపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రాథమిక,ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన పలు భక్తి,జానపద,సామాజిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి.మొదటి సారిగా పాఠశాల వార్షిక వేడుకలు నిర్వహించడంతో గ్రామస్తులు,పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రారంభం నుండి మొదలుకొని ప్రస్తుతం వరకు విద్యను అభ్యసించి వివిధ ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగాలు సాధించిన పూర్వ విద్యార్థులను,ఉద్యోగస్తులను




పాఠశాల యాజమాన్యం నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి నరేందర్ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం గ్రామస్తులు కలిసికట్టుగా కృషి చేయడం అభినందనీయమని పాఠశాలల్లో ప్రతిఏటా 100% పదవ తరగతి ఉత్తీర్ణత సాధించడమే లక్ష్యంగా గురువులు పనిచేయడం జరుగుతుందని అన్నారు. పాఠశాలకు సహకరించిన దాతలను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వాసవి రవి బెజ్జంకి మోహన్ మాజీ ఉప సర్పంచ్ జగిలేటి హరీష్ రావు అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్లు లక్ష్మి, రాజేశ్వరి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు హేమలత, పాఠశాల పూర్వ విద్యా ర్థులు, ఉద్యోగస్తులు వేల్పుల స్వామి యాదవ్, బొమ్మకంటి సునీల్,వడకాపురం సత్య వంశీ,నరేష్,గంగస్వామి,నాగరాజు,రమేష్,లక్ష్మి కాంతం,విజయ్,ప్రతాప్,రమ,నరేష్,రామాలయ కమిటీ చైర్మన్ కోల రాజు,మాజీ ఎస్ఎంసి చైర్మన్ రమేష్, నాయకులు నారాయణ, రాము, గంగారెడ్డి, పూర్వ విద్యార్థులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ అవార్డుకు ఎంపికైన కాయితి శంకర్

**సూర్య,రాయికల్**

రాయికల్ పట్టణానికి చెందిన కాయితి శంకర్‌కు లండన్‌లోని మెక్సికో టొలాసా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డుకు ఎంపికచేసినట్లు యూనివర్సిటీ అధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాయితి శంకర్ పాత్రికేయునిగా, అంబేద్కర్ వాదిగా సమాజం లోని బడుగు బలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు రాజ్యాంగ పరిరక్షణ కోసం, ఉపాధి హామీ కార్మికులు,అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం,కుల వివక్షలకు వ్యతిరేకంగా గత 10 సంవత్సరాలుగా నిరంతరం జగిత్యాల జిల్లా తో పాటు,తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసినందుకు గాను ఈ అవార్డు ప్రదానం చేయునున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డును మహారాష్ట్ర నాసిక్‌లో ఏప్రిల్ 27 తేదిన ప్రదానం చేయునున్నట్లు తెలిపారు.



కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల సమతా సైనిక్ ధళ్ నాయకులు మెట్టు దాస్, ఉయ్యాల శోభన్, కోట శంకర్, నరేందర్ రాయికల్ అంబేద్కర్ సంఘం నాయకులు చెంగలి గంగాధర్, బాపురపు నర్సయ్య, గుర్రం రత్నాకర్,చింతకుంట సాయికుమార్,మాల మహానాడు నాయకులు కొంద్ర గంగాధర్,దామెర రాజయ్య బలిజ రాజారెడ్డి, చింతకుంట గంగాధర్, బొల్లం విజయ్,మద్దెల నారాయణ,సంకె మహేష్,బిట్ల ప్రకాష్, అంబేద్కర్ సంఘాల నాయకులు నర్సాపురం రవీందర్, నక్క విజయ్, ప్రమోద్,కట్కూరి మల్లేశం,పేట భాస్కర్, రాయికల్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శి,ప్రెస్ క్లబ్ జేఏసి నాయకులు,బిజెపి నాయకుడు చిలుక మర్రి మదిన్ మోహన్ తదితరులు అభినందించారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన సంజయ్ బోధి కస్తూరే, ఇండియా కో ఆర్డినేటర్ రమేష్ బిగాన్, కోర్ డా.కట్ట బొమ్మన్‌కి కాయితి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

## - అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు జువ్వాడి నర్సింగరావు

**సూర్య మల్లాపూర్**

అనారోగ్యాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స చేయించుకోలేని పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఒక వరం వంటిది అని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు. మల్లాపూర్ మండల వ్యాప్తంగా 49 మంది లబ్ధిదారులకు రూ. 17,లక్షల 16,500 విలువగల నిధులు మంజూరు కాగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు ఆదివారం చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పూర్తి



పారదర్శకంగా నిజమైన లబ్ధిదారులకు అందేలా చూస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటుందని స్థానిక కార్యకర్తలు ప్రజలకు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి అర్హులకు లబ్ధి చేకూర్చే దిశగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిషన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడపుల పుష్పలత నర్సయ్య, కోటగిరి ఆనంద్ గౌడ్, సిరిపూర్ మాజి సర్పంచ్ నల్ల బాపు రెడ్డి, గడ్డం శ్రీనివాస్ రెడ్డి, సిరిపురం రవీందర్, నూతిపెల్లి రాజం, బండారి రమేష్, రాజరెడ్డి, నిమ్మల జెలేంధర్ రెడ్డి, నిఘా రవి, రాము, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 30న ఇల్లంతకుంటలో మహనీయుల జయంతోత్సవ సభ

## - ఎమ్మెల్యే చేతుల మీదుగా కరపత్రాల ఆవిష్కరణ

**సూర్య, ఇల్లంతకుంట**



ఈ నెల 30న ఇల్లంతకుంట మండల కేంద్రంలో జ్యోతి బాపూలే, బాబు జగ్జీవన్ రాం, డా.బి ఆర్ అంబేద్కర్‌ల మహనీయుల జయంతోత్సవ సభను నిర్వహించ తలపెట్టగా కమిటీ కన్వీనర్ సావనపెల్లి రాకేష్ ప్రకటన ఆదివారం తెలిపారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ చేతుల మీదుగా కరపత్రాలను ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు వూట్కూరి వెంకట రమణ రెడ్డి,గుడిసె ఐలయ్య యాదవ్,ఏ ఎం సి మాజీ చైర్మన్ మామిడి సంజీవ్,రెడ్డి సంఘం జిల్లా నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, దళిత సంఘాల జిల్లా నాయకులు పసుల వెంకన్న, కాసుపాక శంకర్,మాజీ సర్పంచ్‌లు ముత్యం అమర్ గౌడ్,ఎలుక లక్ష్మి స్వామి,మాల మహానాడు మండల అధ్యక్షులు ఎలుక రామస్వామి, ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షులు మంద రాజు,ప్రధాన కార్యదర్శి,సావనపెల్లి శంకర్,మైనార్టీ సంఘం మండల ప్రధాన కార్యదర్శిఎండి ఉస్మాన్, స్పోర్ట్స్ క్లబ్ ఇల్లంతకుంట అధ్యక్షులు మామిడి రాజు,యువజన సంఘాల నాయకులు మామిడి విజయ్, మచ్చ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

## - ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లాలోని కోరుట్ల, జగిత్యాల నియోజకవర్గాల్లో కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలులతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆదివారం ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. చేతికి వచ్చిన వరి, మామిడి పంటలకు తీరని నష్టం వాటిల్లిందని పేర్కొన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాల్లో నిల్వ చేసిన ధాన్యం పూర్తిగా తడిచి పోయిందని తెలిపారు. కోతకు సిద్ధంగా ఉన్న మామిడి కాయలు రాలి రైతులకు పెను నష్టం వాటిల్లిందన్నారు. ఒక్క కోరుట్ల నియోజకవర్గంలోనే 12 వేల ఎకరాల్లో వరి, మామిడి, మొక్కజొన్న, నువ్వులు, సజ్జ పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 6 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని వివరించారు. అలాగే జగిత్యాల జిల్లాలోని మిగతా మండలాల్లోనూ పంటనష్టం వాటిల్లిందని, అకాల వర్షాలు, ఈదురు గాలులకు పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# ప్రజా వాణి రద్దు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల కలెక్టరేట్లో ఈ నెల 21 సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ సత్య ప్రసాద్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజలు వినతులు ఇవ్వడానికి కలెక్టరేట్‌కు రావొద్దని విజ్ఞప్తి చేశారు. భూ భారతి అవగాహనా సదస్సులు జగిత్యాల జిల్లాలోని అన్ని మండలములో నిర్వహిస్తున్నందున అధికారులు భూ భారతి అవగాహన సదస్సులలో ఉన్నందున ప్రజావాణి రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ప్రకటనలో వెల్లడించారు.

# కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య మల్యాల**



మల్యాల మండలం నూకపల్లి, రామన్నపేట,మద్దుట్ల,ముత్యంపేట, మల్యాల గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆదివారం అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్‌కు తరలించారని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎమ్మార్వో,ఆర్ఐ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల హక్కులను కాపాడుతూ, సంస్థను రక్షించే సత్తా మాకే ఉంది

**- సింగరేణి కాలరీస్‌ను ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టాలని చూస్తే సహించేది లేదు**

**- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**సూర్య-గోదావరిఖని**




సింగరేణి కాలరీస్ లో పనిచేస్తున్న కార్మికుల హక్కులను కాపాడుతూ.. సంస్థను రక్షించేది సత్తా కలిగిన ఏకైక యూనియన్ ఏఐటీయుసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే, ఆ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు అన్నారు. ఈ మేరకు ఆదివారం ఎన్టీపీసీ లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రామగుండం ఏరియా-1 బ్రాంచి ఆధ్వర్యంలో జరిగిన సింగరేణి యువ కార్మికుల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో వందేళ్ల కు పైగా చరిత్ర కలిగిన ఏకైక ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి కాలరీస్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేటు వ్యక్తుల చేతుల్లో పెట్టడానికి కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కుట్రలను తిప్పి కొట్టేందుకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఉద్యమాలకు సిద్ధమవుతున్న వేళ యువ కార్మికులు సైనికుల్లా ఐక్యంగా ఉండి సంస్థను కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. గతంలో ప్రైవేటు రంగంలో ఉన్న సింగరేణి సంస్థను ఎందరో నాయకులు తమ జీవితాలను, ప్రాణాలను త్యాగం చేసి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ రంగ సంస్థగా మార్చుకోవడం జరిగిందని వివరించారు. నాటి నుంచి నేటి వరకు సింగరేణిలో అనేక ఉద్యమాలు చేపట్టి కార్మికుల సంక్షేమం, అనేక హక్కులను సాధించుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల వల్ల సింగరేణి కి కొత్త బొగ్గు గనులు రాకపోవడం ద్వారా ఉన్న గనులను ఓపెన్ కాస్టులుగా మారుస్తూ, కార్మికుల సంఖ్య గణనీయంగా తగ్గుముఖం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి సంస్థకు కొత్త బొగ్గు గనులు కేటాయిస్తేనే సంస్థ మనుగడ కొనసాగుతుందని, లేకుంటే యువ కార్మికుల కు ఉద్యోగ భద్రత కరువయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సింగరేణి సంస్థకు వచ్చే లాభాలు కార్మికుల సంక్షేమం, ప్రభావిత ప్రాంతాల అభివృద్ధి కోసం మాత్రమే ఉపయోగించాల్సి ఉండగా రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి కి చెందిన కోట్లాది రూపాయలను వాడుకుంటూ సంస్థకు నష్టం చేస్తుందని కూనంనేని ఆరోపించారు. సింగరేణి కి బకాయి పడ్డ వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. సింగరేణి లో రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిపోయిందని, దీనిని అరికట్టాలని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ పరిరక్షణ, కార్మికుల సంక్షేమం కోసం, కొత్త గనులు రావడం కోసం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ చేపట్టబోయే ఉద్యమాలకు యువ కార్మికులు అండగాన్ని నిలవాలని కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు పిలుపునిచ్చారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఆర్జీ-1 బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో ఏఐటియుసి కేంద్ర ఉపాధ్యక్షులు ఎల్.ప్రకాశ్, ఉప ప్రధాన కార్యదర్శులు మడ్డి ఎల్లా గౌడ్, వై.వి.రావు, మాట్లాడగా, ఉప ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రం, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శులు కందుకూరి రాజారత్నం, జూపాక రాంచందర్, ఆర్జీ-2, 3 బ్రాంచి కార్యదర్శులు జీగురు రవిందర్, మందల రాంచంద్రారెడ్డి, బ్రాంచి ఉపాధ్యక్షులు మాదన మహేష్, సంకె అశోక్, బ్రాంచి కోశాధికారి ఎస్ వెంకట్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు గోసిక మోహన్, జిల్లా పూర్వ కార్యదర్శి గౌతం గోవర్ధన్, నగర కార్యదర్శి కనకరాజు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపూరి సూర్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం తదితరులు పాల్గొన్నారు. ఇట్టి సదస్సు కు ముందుగా గోదావరిఖని పట్టణంలోని ఫైవింక్లయిన్ చౌరస్తా నుంచి ప్రధాన చౌరస్తా, మార్కెండయ కాలనీ, గౌతమి నగర్ మీదుగా ఖాజిపల్లి లోని ఫంక్షన్ హాల్ వరకు బైక్ ర్యాలీ జరిగింది. ఈ సందర్భంగా కళాకారులు ఎజ్జ రాజయ్య, లెనిన్, జూల మోహన్, జాలిగం రాజు తదితరులు సదస్సు లో కార్మిక చైతన్య గేయాలు ఆలపించారు. ఇంకా ఈ సదస్సు లో బ్రాంచి ఆఫీస్ బేరర్స్, పిట్ కార్యదర్శులు, యువ కార్మికులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నేటి యువత లింగంపల్లి నాగరాజును ఆదర్శంగా తీసుకోవాలి

**- సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్**

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా గునుకుల కొండాపూర్ వాసి లింగంపల్లి నాగరాజు ఎన్నిక కావడం గునుకుల కొండాపూర్ గ్రామానికి గర్వకారణమని తెలంగాణ సిపిఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. ఆదివారం లింగంపల్లి నాగరాజును శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం హన్మండ్ల భాస్కర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతమైన గునుకుల కొండాపూర్‌లో పుట్టి పెరిగి బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన లింగంపల్లి నాగరాజును నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అదృష్టంతో పదవులు రావని కష్టపడితేనే ఉన్నతమైన స్థానంలో ఉంటామని అన్నారు. తన ఊరు తోపాటు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో తనకు సీనియర్ అయిఉండి అధ్యక్షుడు కావడం తనకు చాలా సంతోషంగా ఉందని భాస్కర్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుండే పాఠశాలలో కళాశాలలో నిర్వహించే అన్ని కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనే వాడని ప్రస్తుతం గ్రామంలో అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మోకు దెబ్బ అధికార ప్రతినిధి జాగిరి శ్రీనివాస్ గౌడ్, కరీంనగర్ డైరీ గునుకుల, కొండాపూర్ కార్యదర్శి న్యాలపట్ల శంకర్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొరివి కొమురయ్య, కొరివి రాములు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం చెల్పూర్ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో 1993-94 పదవ తరగతి చదువుకున్న విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు చదువు నేర్పిన గురువులను ఘనంగా సన్మానం నిర్వహించి, అనంతరం తాము చదువుతున్న సమయంలో జరిగిన సంఘటనలను నెమరు వేసుకున్నారు. తాము ఇప్పుడు ఏ స్థాయిలో ఉన్నాము, ఏం చేస్తున్నాము అనే విషయాలను వివరించి నాటి తమ సహచరులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు అనురాధ, పూర్వ ఉపాధ్యాయులు కాల్వ జనార్దన్ రెడ్డి, చంద్రయ్య, సీతారామయ్య, రాజేంద్ర ప్రసాద్, మల్లారెడ్డి,కృష్ణప్రియ,పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## అనాధగా మారిన కూతురుకి ఆర్థిక సహాయం

**సూర్య, చొప్పదండి**



లక్షెట్టిపేట మండలం దొనబండ గ్రామానికి చెందిన పరాంకుశం శారద (కాట్నపల్లి ఆడబిడ్డ) అనారోగ్యంతో మృతి చెందగా అనాథగా మారిన వారి కూతురుకి చొప్పదండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఈ 5 వేల రూపాయల నగదును అందించినట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, గాజంగి రాములు, కట్టెకోల లక్ష్మణ్, బండారి ఆంజనేయులు, బండారి దేవేందర్, పిట్టల మహేష్, కట్టెకోల అనిల్, ఈసారపు అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చంద్రబాబు జన్మదిన వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపి సిఎం నారా చంద్రబాబు నాయుడు 75 వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్కే ఫయాజ్, వర్దినేని లింగారావు, రామగిరి అంకూస్, శివ, కోటేశ్వరరావు, ఆడెపు రవీందర్, ప్రతాప్ రాజు, ఇనుగాల గోవర్ధన్, కామిని రాజేశం, బత్తిని సంజీవ్, కాట్రపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం మండల కేంద్రానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు రూ. 14,2500/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను జువ్వాడి నర్సింగరావు పార్టీ నాయకులతో కలిసి బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకట్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాం గంగాధర్, మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్, బండి రాజేష్, డబ్బా మాజీ సర్పంచ్ గంగాధర్, రావుల గణేష్, బండి రాజేష్, నల్ల రమేష్, బూస రాజేశ్వర్, నల్ల రామరాజు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



కోరుట్ల పట్టణం లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం నిర్వహించారు. దేవాదాయ శాఖ జగిత్యాల డివిజన్ ఇన్స్పెక్టర్ రాజమౌళి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించగా, శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయ చైర్మన్‌గా ఎతిరాజు నరసయ్య, ధర్మకర్తలుగా నేతి శ్రీనివాస్, కట్కం దివాకర్, కోట గంగాధర్ గుడికె రాములు, చిలివేరి విజయ్, చిట్యాల పద్మ,ఎక్స్ అఫీషియల్ మెంబర్‌గా నరసింహ చారి ప్రమాణ స్వీకారం చేశారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగారావు హాజరయ్యారు. ఈఓఎం విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ మేడిపల్లి నరసయ్య మాజీ కౌన్సిలర్ తిరుమల గంగాధర్, కొంతం రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్, అన్నం అనీల్, పుప్పాల ప్రభాకర్, మాజీ కౌన్సిలర్ ఎంబేరి నాగభూషణం,ఆడెపు మధు, మచ్చ కవిత పెరుమాండ్ల సత్యనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి జన్మదిన వేడుకలు

**సూర్య ఎండపల్లి**



ఎండపల్లి మండల కేంద్రంలో భారాస పార్టీ అధ్యక్షులు సింహాచలం జగన్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, కొప్పుల ఈశ్వర్ అభిమానులు పాల్గొన్నారు.

## వెదిరలో ఘనంగా ఈస్టర్ వేడుకలు..

**సూర్య రామడుగు**



రామడుగు మండలం వెదిర గ్రామంలో ఆదివారం సిఎస్ఐ చర్చిలో క్రిస్టియన్ సోదరీ సోదరీ మణులు ఈస్టర్ వేడుకలను ఘనం గా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీపీసీసీ ఎస్సీ ఎస్టీ విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ వెన్న రాజ మల్లయ్య క్రిస్టియన్ సోదరులకు స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా సిఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థ నలు జరిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రిస్టియన్ సోదరులు పాల్గొ న్నారు.

## శాలపల్లి - ఇందిరానగర్ గ్రామ కాంగ్రెస్ కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్ రూరల్**

హుజురాబాద్ మండలం శాలపల్లి - ఇందిరానగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యవర్గం ఆదివారం ఎంపికైందని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొల్లూరు కిరణ్ తెలిపారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా గద్దల శ్రీధర్ ని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మహిళా మండల ప్రెసిడెంట్ పుల్ల రాధ, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఇంచార్జి మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.

# గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



రైతులు కష్టపడి ఆరుగాలం పండించిన వరి ధాన్యం కొనుగోలులో గతంలో కటింగ్ లతో రైతులను నిలువు దోపిడీ చేశారని, పెద్దపెల్లి ఎమ్మెల్యేగా విజయరమణారావు గెలిచాక నియోజకవర్గంలో ఒక గింజ కటింగ్ లేకుండా వారి ధాన్యం కొనుగోలు జరుగుతుందని కాల్వ శ్రీరాంపూర్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, సింగిల్ విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి లు అన్నారు. ఆదివారం కాల్వ శ్రీరాంపూర్ మండలంలో శ్రీరాంపూర్ సహకార సంఘం ఆధ్వర్యంలో పెద్దంపేట్, లక్ష్మీపురం, ఆరేపల్లి, మోట్లపల్లి, కిష్టంపేట్, పెద్దరాతుపల్లి, కునారం సహకార సంఘం ఆధ్వర్యంలో ఇదులాపూర్, జాఫర్ ఖాన్ పెట్ గ్రామాల్లో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోళ్లను చైర్మన్ లు చదువు రామచంద్రారెడ్డి, గజవెల్లి పురుషోత్తం, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి లు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సారయ్య గౌడ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రైతుల వరి ధాన్యం కొనుగోలు లో విరివిగా కటింగుల పేరిట రైతులను నిలువు దోపిడి చేసుకున్నారన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే గా విజయ రామారావు గెలిచాక రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో లేని విధంగా గింజ కటింగ్ లేకుండా వరి ధాన్యం కొనుగోలు జరుగుతుందని, కేంద్రాల్లోకి దాన్యం తీసుకువచ్చి రైతులు తక్కువ పార్టీలను పొంది నిరంధిగా ఉండవచ్చు అన్నారు. 48 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయన్నారు. అదేవిధంగా పెద్దపెల్లి ఎమ్మెల్యే విజయ రమణా రావు సహకారంతో మండలంలోని టేలాండు చివరి ప్రాంతాలకు సాగునీరు అందించి రైతులను ఆదుకున్నామన్నారు. అకాల వర్షాల వల్ల దురదృష్టవశాత్తు పంటలకు నష్టం జరిగితే రైతులు ఆధ్వర్యంలో వర్షానికి తడిసి న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా కృషి చేస్తామన్నారు. గత సీజన్ లో సన్న వడ్ల బోనస్ రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వం రైతులకు 1234 కోట్ల రూపాయలను అందించగా అందులో ఒక్క పెద్దపెల్లి నియోజకవర్గ రైతాంగానికి అత్యధికంగా 59 కోట్ల 15 లక్షల రూపాయల బోనస్ అందించడానికి కృషి చేసిన ఘనత ఎమ్మెల్యే విజయ రమణారావుకే దక్కుతుందన్నారు. రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోకి తీసుకువచ్చి ప్రభుత్వ మద్దతు ధర బోనస్ పొందాలని సూచించారు. కేంద్రాల వద్ద ఎటువంటి ఇబ్బం దులు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని చైర్మన్ ల తో పాటు సారయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ లు గజవెల్లి పురుషోత్తం, చదువు రామచంద్రారెడ్డి, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ కామిడీ సంధ్య వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు పోన్నమనేని దేవేందర్ రావు, రావి సదానందం, అటికం శంకర్ గౌడ్, డైరెక్టర్ జంగ శ్రీనివాసరెడ్డి, సీఈఓ లు కొల్లేటి శ్రీనివాస్, బోడకుంట విజేందర్, సింగిల్ విండో, మార్కెట్ డైరెక్టర్లు, నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ధర్మారం లో ఘనంగా మాజీ మంత్రి కొప్పుల జన్మదిన వేడుకలు

**సూర్య ధర్మారం**



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి వర్యులు కొప్పుల ఈశ్వర్ పుట్టిన రోజును పురస్కరించుకొని ఆదివారం నాడు ధర్మారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ కొప్పుల ఈశ్వర్ జీవితం తెరిచిన పుస్తకం అని కొప్పుల ఈశ్వర్ పేదల పక్షాన పోరాడిన వ్యక్తి అని, సింగరేణి కార్మికునిగా తన యొక్క జీవితాన్ని ప్రారంభించిన కొప్పుల ఈశ్వర్ తెలంగాణ రాష్ట్రం కోసం కేసీఆర్ ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ పార్టీలో చేరి కెసిఆర్ అడుగుజాడల్లో నడుచుకుంటూ తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించారని అన్నారు. ఈ కార్యక్ర మం లో మేడారం సింగిల్ విండో అధ్యక్షులు ముత్యాల బలరాం రెడ్డి బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రాచూరి శ్రీధర్ మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లు గుర్రం మోహన్ రెడ్డి కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ఫ్యాక్స్ వైస్ ఛైర్మెన్ సమంతుల రాయమల్లు పూసుకూరి రామారావు మాజీ ఎం పి టీ సీ లు మిట్ట తిరుపతి దాడి సదయ్య ఎండి రఫీ పాకాల రాజయ్య కూరపాటి శ్రీనివాస్ కొత్త మోహన్ ఆవుల వేణు ఆవుల శ్రీనివాస్ కాంపెల్లి చెంద్ర శేఖర్ దేవి నళినికాంత్ దేవి వంశీ ఆవుల లత దేవి అపర్ణ బద్దం సుజాత తది తరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డ్రైవర్ ను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట గ్రామ వాస్తవ్యులు ఆర్టీసీ డ్రైవర్ దండే సంజీవ్ గుండె నొప్పితో బాధపడుతూ కరీంనగర్ లోని వన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుం డగా వారిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు కోరారు.

## మరణించిన.. సంపత్ చూపు సజీవం

**- గుండెపోటుతో మృతి - నేత్రాలను దానం చేసిన కుటుంబం**
**- అభినందించిన సదాశయ ఫౌండేషన్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



గుండెపోటుతో మృతి చెందిన ఆయన చూపు మాత్రం ఈ లోకాన్ని చూస్తూనే ఉంది. ఇంటి పెద్ద దిక్కును కోల్పోయిన విషాదంలో కూడా.. మరో ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించేందుకు మృతిని నేత్రాలను దానం చేసి ఆదర్శంగా నిలిచింది ఆ కుటుంబం. వివరాల్లోకి వెళ్తే...పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం బేగంపేట గ్రామానికి చెందిన చిప్ప సంపత్(37) అనే యువకుడు గుండెపోటుతో శనివారం సాయంత్రం హైదరాబాదులోని ఒక ప్రైవేటు ఆసుపత్రిలో మృతి చెందారు. హైదరాబాద్ లోని ఓ ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. భార్య సంధ్య, కూతురు లక్ష్మి ప్రసన్న ఉన్నారు. ఉద్యోగరీత్యా కుటుంబ సభ్యులతో హైదరాబాద్ లో ఉంటున్నాడు. శనివారం సాయంత్రం నీరసంగా ఉన్న సంపత్ ఛాతిలో నొప్పిగా ఉందం టూ ఒకసారిగా అపస్మారక స్థితిలోకి చేరడంతో, ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ మాదాపూర్ లోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స కోసం తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే సంపత్ మృతి చెందాడని వెల్లడించారు. అకస్మాత్తుగా సంపత్ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు గుండెలవిశేలా రోదించారు. సంపత్ కళ్ళను దానం చేస్తే ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించవచ్చని మృతుని కుటుంబ సభ్యులకు, వారి దగ్గర బంధువు సారయ్య,వెంకటరమణ దంప తులు అవగాహన కల్పించారు. దీంతో స్పందించిన కుటుంబం ముందుకు రాగా, సమాచారం తెలుసుకున్న సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు ఆధ్వర్యంలో ఆదివారం ఎల్వీ ప్రసాద్ ఐ బ్యాంక్ టెక్నీషి యన్ ప్రదీప్ నాయక్ సహకారంతో మృతిని నేత్రాలను సేకరించి హైదరా బాదుకు తరలించారు. ఈ సందర్భంగా ఇంటి పెద్దదిక్కును కోల్పోయిన దుఃఖంలో కూడా మరో ఇద్దరు అందులకు చూపులు ప్రసాదించడానికి సంపత్ నేత్రాలను దానం చేసి గ్రామంలో కుటుంబం స్ఫూర్తిగా నిలిచిందని సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్ష, కార్యదర్శులు టి శ్రవణ్ కుమార్, లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు సాన రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, కార్యదర్శి భీష్మ చారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు, సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు వెంకట రమణారెడ్డి, జంగపల్లి విశ్వతేజ, దొబ్బెట శంకర్, మాటేటి శ్రీనివాస్, రాజేష్, తదితరులు అభినందించారు. సంపత్ అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

## శారీరక మానసిక దృఢత్వానికి ప్రాచీన యుద్ధకళలు తోడ్పడతాయి

**- బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డి బోయిన గోపి**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**



చిన్నారుల్లో శారీరక మానసిక దృఢత్వానికి ప్రాచీన యుద్ధ కళలు ఎంతగానో తోడ్పడతాయని జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డి బోయిన గోపి అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మున్నూరు కాపు ఫంక్షన్ హాల్ లో ఆదివారం జరిగిన పార్క్ కుంఫు అకాడమీ విద్యార్థులకు బెల్టుల ప్రధాన ఉత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

స్పార్క్ కుంగ్ ఫు అకాడమీ సిరిసిల్ల మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, కరీంనగర్ వన్ టౌన్ ఎస్ఐ సాయి కృష్ణ తోపాటు అతిథులుగా న్యూరో ఫిజీషియన్ మంజూష, సైకియాట్రిస్ట్ పున్నం చందర్, బిజెపి నాయకులు దుమాల శ్రీకాంత్,డెంటిస్ట్ డాక్టర్ శివరామకృష్ణలు హాజరై జ్యోతి ప్రజ్వలనచేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా రెడ్డిబోయిన గోపి మాట్లాడుతూ కుంగ్ ఫు లాంటి యుద్ధ విద్యలను నేర్చుకోవడం వల్ల ఆపద సమయాలలో మనల్ని మనం రక్షించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు విద్యార్థులు చోడిబోయిన శివేష్, ఎల్లే హరిహర లు బ్లాక్ బెల్ట్ సాధించగా,6గురు విద్యార్థులు యెల్లో, 8మంది ఆరంజ్,8మంది గ్రీన్,10మంది బ్లూ,8మంది పర్పుల్, 8మంది బ్రౌన్ బెల్ట్ సాధించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న 120 మంది విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన కుంగ్ ఫు హ్యాండ్ మూమెంట్స్, కటాస్,ఫైట్,నాంచాక్ మూమెంట్స్, స్టిక్ రోలింగ్, ఫైర్ తో స్టిక్ రోలింగ్ విన్యాసాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎగ్జామినర్ గా మాస్టర్ వడ్నాల శ్రీనివాస్ వ్యవ హరించగా ,మాస్టర్ గగ్గూరి దివ్య, మాస్టర్ వోడ్నాల అన్నపూర్ణ తోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు కార్యక్రమంలో పాల్గొన్నారు

## బేతెల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో పునరుత్థాన ఆరాధనలో పాల్గొన్న దుద్దిల్ల శ్రీను బాబు

**సూర్య మంథని**




ఈస్టర్ పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం మంథని పట్టణంలోని ఎరుకల గుడంలో గల బెతేల్ గాస్పల్ ప్రేయర్ మినిస్ట్రీస్ లో జరిగిన పునరుత్తాన ఆరాధనలో శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవులను ఉద్దేశించి శ్రీనుబాబు మాట్లాడుతూ, యేసుక్రీస్తు అందరిని ఒకే విధంగా ప్రేమించాలని, అదే మార్గంలో మేము కూడా మంథని నియోజక వర్గంలో ఉన్న అందరిని సమానంగా చూస్తామని, ఆ ప్రభు చూపిన మార్గంలో నడుచుకుంటామని ఈ సందర్భంగా క్రైస్తవులకు ఈస్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక పాస్టర్ గౌరవాధ్యక్షులు ఎలిసా, ఎంసిపిఎఫ్ అధ్యక్షులు ఐతు డేవిడ్, ఐతు లూకా, సంఘ పెద్దలు, సంఘ సభ్యులు, మాజీ మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమా - సురేష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అయిలి ప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానంద%శీ%, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను పెద్దపలి జిల్లా

**-నిరుద్యోగ యువతి యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలీ**
**- ఇరికి మహేష్ జిల్లా ఉపాధ్యక్షుడు యువజన కాంగ్రెస్ పెద్దపలి**

**సూర్య యైటింక్లైన్ కాలనీ.**



పెద్దపలి జిల్లా నిరుద్యోగ యువతి యువకులు ఈ నెల 24 తేదీన నూతన సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో రూమ్ నెంబర్ 225 లో నిర్వహించబడును. ఈ జాబ్ మేళాకు కృషి చేసిన రాష్ట్రం ఐటీ పరిశ్రమ శాసనసభ శాఖ మంత్రి శ్రీ డి శ్రీధర్ బాబు , రామగుండం శాసన సభ్యులు అభివృద్ధి ప్రదాత శ్రీ రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ యువజన కాంగ్రెస్ పార్టీ పక్షాన కృతజ్ఞతలు తెలియజేస్తూ, జాబ్ మేళా విద్య అర్హత డిగ్రీ, ఫిజి యబిఎ, యసిఎ చదివిన వారు హాజరై తమతమ ప్రతిభ చూపి ఉద్యోగం అవకాశం పోదగలరు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు యండి అప్సర్ తదితరులు పాల్గొన్నారు.

## నాగవెల్లి కుటుంబాన్ని పరామర్శించిన ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్

**సూర్య, సెంటినరీ కాలనీ**





ఆర్జీ-3 టీబీజీకేఎస్ ఉపాధ్యక్షులు, సెంటినరీ కాలనీ కి చెందిన అడ్రియాల విటీసీ ఓవర్ మెన్ నాగవెల్లి సాంబయ్య మాతృమూర్తి గట్టమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని ఓసీపీ-1 ప్రాజెక్ట్ ఆఫీసర్ జంగేటి రాజశేఖర్ ఆదివారం పరామర్శించారు. హనుమకొండ జిల్లా వేలేరు మండలం ఎర్రబెల్లి గ్రామంలో ఆయన కుటుంబ సభ్యులు కుమారులు నాగవెల్లి మొగులయ్య,సాంబయ్య, రుద్రయ్య, రవీందర్ లను సీనియర్ జర్నలిస్ట్ పివిరావు, సీనియర్ ఎస్&పీసీ సూదుల ఐలయ్య, తన్నీరు ప్రదీప్ పరామర్శించారు.

### ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థుల

# జీవవైవిధ్య క్షేత్ర పర్యటన

**సూర్య కరీంనగర్**



ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులు జీవశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ నల్లక మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బల్లార్ పూర్ లో గల అటల్ భేహార్ వాజ్పేయి బొటానికల్ గార్డెన్ సందర్శిస్తూ వివిధ రకాల పూల మొక్కలు, ఎగ్జిబిషన్ సెంటర్, మ్యాథమెటిక్స్ పార్క్, కన్జర్వేషన్ జోన్ పార్కు, రోజ్ గార్డెన్, మ్యూజియం సెంటర్, పొదల గార్డెన్, ఔషధ మొక్కల గార్డెన్, పరిణామ గార్డెన్, నేచురల్ హిస్టరీ మ్యూజియం, జీవ సంరక్షణ పార్క్, పార్కులు విద్యార్థులలో సైన్స్ పట్ల అవగాహనను పెంపొందించడం వల్ల జీవవైవిధ్యాన్ని కాపాడడానికి వీలవుతుందని,ఈ యొక్క క్షేత్ర పర్యటన ద్వారా విద్యార్థు ప్రత్యక్ష అనుభవాల ద్వారా విషయా వగాహన పెరుగుతుంది . ఈ బొటానికల్ గార్డెన్లో ఐదు ఎకరాలలో కాగితం పూల గార్డెన్ ని అభివృద్ధి చేయడం జరిగింది ఇది విద్యార్థులను ఎంతగానో ఆకర్షించింది కాగితం పూలలోని వైవిధ్యాన్ని విద్యార్థులు అనుభవం ద్వారా అర్థం చేసుకోవడం జరిగింది. అదేవిధంగా తడాబా నేషనల్ పార్క్ సందర్శించడం జరిగింది. వివిధ రకాల వన్యప్రాణులు వాటి యొక్క సంరక్షణ వా ఆహారపు అలవాట్లు,వాతావరణ పరిస్థితుల ప్రభావం వాటిపై ఎలా ఉంది అనే విషయాన్ని విద్యార్థులు అవగాహన చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో నారాయణ, డాక్టర్ సుజాత డాక్టర్,డాక్టర్ దేవేందర్,డాక్టర్ తిరుపతి,రవళి కృష్ణ, రేఖా రాణి, రమ్య, ప్రియాంక.డిగ్రీ, పీజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సమ్మయ్య

**సూర్య, హుజురాబాద్**



తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర కార్యదర్శిగా తునికి సమ్మయ్యను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికై సమ్మయ్య చేసిన కృషిని గుర్తించి ఆయనకు రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ శక్తివంచన లేకుండా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు.



## హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ హాకీ క్లబ్ నూతన అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి లను ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు హాకి క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమా మహేశ్వర్, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి. సజ్జు లను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో గత 60 సంవత్సరాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఆరెల్లి రమేష్, ఎండి. యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే. రాజేష్, ఎస్. విక్రమ్, ఏం. విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.




## ఈస్టర్ అత్యంత పవిత్రమైన పండుగ

**- నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు : పాస్టర్ జయరాజ్**

**సూర్య - మానకొండూర్ :**

ప్రపంచ క్రైస్తవులందరికీ ఈస్టర్ అత్యంత పవిత్రమైన, అద్భు తమైన పండుగ. ఇది ప్రభువైన యేసుక్రీస్తు సిలువపై అర్పించిన త్యాగం తరువాత, మూడవ రోజున మరణాన్ని జయించి తిరిగి లేచిన మహత్తర ఘట్టం. ఈ పునరుజ్జీవనం క్రైస్తవ విశ్వాసానికి పునాది రాయి కాగా మానకొండూర్ మండలం కొండపల్కల గ్రామంలోని యేరుసలెం ప్రార్థన మందిరంలో నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ జయరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థన చేసిన అనంతరం కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు పాస్టర్ జయరాజ్ మాట్లాడుతూ ఈస్టర్ మానవాళిని పాపం,మరణ బంధకాల నుండి యేసు విడిపించిన మహోన్నత త్యాగాన్ని స్మరిస్తుందన్నారు.ఈస్టర్ కేవలం గతంలో జరిగిన ఒక సంఘటనను గుర్తుచేసుకోవడం మాత్రమే కాదని ఇది ప్రతి విశ్వాసి జీవితానికి దిశానిర్దేశం చేసే జీవన సందేశం అని తెలియజేశారు.యేసు మరణాన్ని జయించి తిరిగి లేవడం ఆయనలో ఉన్న దైవశక్తికి నిదర్శనం అని ఆయనను విశ్వసించిన ప్రతి ఒక్కరికీ మరణానంతర జీవితం ఉంటుందనే గొప్ప నిరీక్షణను ఈస్టర్ కల్పిస్తుందన్నారు.జీవితంలో ఎలాంటి కష్టాలు,నష్టాలు ఎదురైనా,మరణం చివరి మెట్టు కాదని ఆ తర్వాత పునరుజ్జీవనం ఉంటుందనే నమ్మకాన్ని ఈ పండుగ బోధిస్తుందని చెప్పారు.ఈస్టర్ ప్రతి క్రైస్తవునికి తన విశ్వాసాన్ని సమీక్షించుకోవడానికి, దేవుని అపారమైన ప్రేమను, క్షమాపణను ధ్యానించడానికి ఒక చక్కని అవకాశం చెప్పుకొచ్చారు. ఈ వేడుకలలో దైవజనులు ప్రసాద్, భాగ్య,సంఘ పెద్దలు దావీదు, యోన, శ్రీనివాస్,కొరయ్య,కోర్నిలు, తదితరులు పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

**- ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త బెజ్జంకి శ్రీకాంత్**

**సూర్య కొత్తపల్లి......**



పశ్చిమబెంగాల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా విఫలమైందని అదేవిధంగా ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తేనే రాష్ట్రం కుదుటపడుతుందని న్యాయవాది సామాజికవేత్త బెజ్జంకి శ్రీకాంత్ అన్నారు. మమతా బెనర్జీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హిందువుల మీద జరుగుతున్నటువంటి దాడులకి పూర్తిగా బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని అదేవిధంగా రాష్ట్రపతి పరిపాలన విధించడం వల్లనే అక్కడ హిందువులు ఉండగలుగుతారని చెప్పారు. .భారతదేశంలో ఉన్నటువంటి యావత్ హిందువులంతా కూడా పశ్చిమబెంగాల్లో ఉన్నటువంటి హిందువులకి మద్దతుగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.



## టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడుకి నివాళులు అర్పించిన టీపీటీఎఫ్

**సూర్య కరీంనగర్ టౌన్**

ఇటీవల దివంగతులైన టి పి టి ఎఫ్ పూర్వ రాష్ట్ర అధ్యక్షుడు కందుకూరు రమణకి కరీంనగర్ టి పి టి ఎఫ్ జిల్లా శాఖ నివాళులర్పించడం జరిగింది. ఇట్టి సంతాప సమావేశంలో పాల్గొన్న టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి, వేల్పుల బాలయ్య లు మాట్లాడుతూ దివంగత కందుకూరి రామన్న గారు టి పి టి ఎఫ్ లో చేసిన సేవలు ఎనలేనివని , వారు ఒక ఆదర్శ సంఘ నాయకులని పేర్కొన్నారు. రాష్ట్ర కౌన్సిలర్స్ కొలుగూరి కిషన్ రావు, అర్కాల శ్రీనివాస్ లు మాట్లాడుతూ కందుకూరి రామన్న నిరంతరం ఫెడరేషన్ భావజాలంతో టిపిటిఎఫ్ సంఘం లోనే కాకుండా సమాజంలో విద్య కొరకు, సామాజిక సమస్యల కొరకు నిరంతరం కృషి సల్పిన గొప్పవాడని పేర్కొన్నారు. సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు మాట్లాడుతూ కందుకూరి రమణ అంకిత భావంతో 30 సంవత్సరాల పైబడి టిపిటిఎఫ్ సంఘంలో గొప్ప నాయకునిగా, సమాజంలోని రైతుల కష్టాల పట్ల కూడా స్పందించి ఉద్యమాలు చేసిన గొప్ప దార్శనికుడని , వారి ఆశయాలను కొన సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు జంకె రామచంద్రారెడ్డి వేల్పుల బాలయ్యలు, రాష్ట్ర కౌన్సిలర్స్ కొలుగూరి కిషన్ రావు, అర్కాల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు వి.శ్రీధర్, ఆంజనేయరావు, జిల్లా కార్యదర్శులు నాగుల శ్రీనివాస్, లక్ష్మీరాజం, కొమురెల్లి,సీనియర్ ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు కోల రాజమల్లు, సీనియర్ కార్యకర్త ఎన్ .బాలయ్యలు పాల్గొన్నారు.

## ఘనంగా ఈస్టర్ పండుగ వేడుకలు

**సూర్య, హుజురాబాద్**

లోక రక్షణ కోసం యేసుక్రీస్తు తిరిగి రావడాన్ని పురస్కరించుకొని ఆదివారం క్రైస్తవులు ఈస్టర్ పండుగను భక్తిశ్రద్ధలతో హుజురాబాద్ సిఎస్ఐ చర్చిలో ఘనంగా జరుపుకున్నారు. గుడ్ ఫ్రైడే రోజున ప్రజల కోసం సిలువ వేయబడిన ఏసుక్రీస్తు తిరిగి ప్రజలను రక్షించడం కోసం సమాధి నుండి వస్తాడని భావించి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని క్రైస్తవులు భావిస్తారని పాస్టర్ జాన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ సదానందం, కార్యదర్శి సొల్లు బాబు, ప్రియాంక, చరణ్, గూడెం రవీందర్, సొల్లు మహేందర్, రోహన్, శ్రీనివాస్, బాబురావు, ఏలియా, వై. పుష్పలత, రవికుమార్, దుబాసి రాణి, బాబు, రజిత, సంపత్, కనక లక్ష్మీ, బాబురావు, స్రవంతి, సొల్లు సునీత, సుమాంజలి, జయంతి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**



రెండవ డివిజన్ విద్యారణ్యపురిలోని రోడ్డు నంబర్ 3 గుంతల మయంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్ తో పాటు కాలనీ ప్రజల విజ్ఞాపన మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాశెట్టి శ్రీనివాస్ లావణ్య తో పాటు డివిజన్ స్థానికులు లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,జగన్ మొజన్ రెడ్డి, స్వామి, తోట రాములు, మూల మధుసూదన్ రెడ్డి, రొండ్ల అశోక్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు.

**- అలరించిన పూజారుల విన్యాసాలు.**

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని గంగారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా పోచమ్మ ఆలయం కి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లా జల్ల సల్లగా ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి వేడుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం పూజారుల విన్యాసాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు మేడి అశోక్ గౌడ్, పెరుమండ్ల కనకయ్య, తాళ్ల పెల్లి శ్రీనివాస్, మేడి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఏరుకొండ శ్రీనివాస్, మేడి రాయ మల్లు, మేడి సతీష్, గర్వందుల భూమయ్య, పాలకుర్తి పరశు రాములుగౌడ్, వీరగోని రమేష్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, మేడి రాజయ్య, ముంజాల శ్రీనివాస్, మేడి దేవేందర్, పూజారులు ఏరుకొండ సమ్మయ్య, ఏరుకొండ కొమురయ్య, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కరీంనగర్ పట్టణ అవోప అధ్యక్షులుగా నలుమాసు సుదర్శనం ఎన్నిక

**55 సూర్య కరీంనగర్ టౌన్**

ఆర్యవైశ్య ఆఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ కరీంనగర్ పట్టణ శాఖ అధ్యక్షుల ుగా నలుమాసు సుదర్శనం ఆదివారం రోజున కరీంనగర్ పట్టణ ఆవోప భవనం నందు జరిగిన ఎన్నికలలో ఘన విజయం సాధించి అధ్యక్షులుగా ఎన్నిక కావడం జరిగింది. సుదీర్ఘకాలం అనగా 12 సంవత్సరాల కాలం అనంతరం పట్టణ అవోప కు జరిగిన ఎన్నికలలో నలుమాసు సుదర్శనం చికోటి శ్రీనివాస్ గాంధీ, ఎలగందల శ్రీనివాస్ త్రిముఖ పోటీలో సుదర్శనం గాంధీ మధ్య హోరా హోరీ పోటీలో సుదర్శన్ విజయం సాధించి అధ్యక్షులుగా ఎన్నికైనట్లుగా ఎన్నికల అధికారి సామ నారాయణ సహాయ ఎన్నికల అధికారి కొమురవెల్లి వెంకటేశం ఎన్నికైనట్లు




ప్రకటించి ప్రమాణస్వీకారం గావించారు. ఈ కార్యక్రమంలో ఓటు వేసి తనను ఆదరించిన బంధుమిత్ర శ్రేయోభిలాషులు అందరికీ సుదర్శన్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అంకితభావంతో సభ్యులందరి సహాయ సహకారాలతో కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు. వీరి ఎన్నిక పట్ల వైశ్య సేవా కేంద్రం అధ్యక్షులు చిదర సురేష్ ప్రధాన కార్యదర్శి పెద్ది విద్యాసాగర్ డైరెక్టర్ నలుమాచు చంద్రశేఖర్. రామిడి శ్రీధర్, చిన్మయ మిషన్ ప్రధాన కార్యదర్శి గజవాద శ్రీనివాస్, భరోసా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు అక్కినపల్లి నాగరాజు, ఆర్యవైశ్య వాసవి వృద్ధాశ్రమం వ్యవస్థాపక అధ్యక్షులు తోట లక్ష్మణరావు స్వరాజ్యబాబు పాత వెంకట నరసయ్య ప్రస్తుత అధ్యక్షులు చిట్టిమల్ల కొండయ్య, కట్కూరి సుధాకర్. సత్యనారాయణ , జిల్లా కెమిస్ట్రీ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు శేషాద్రి ఫార్మ డిస్ట్రిబ్యూటర్స్ కమటాల రామ్మోహన్, ప్రధాన కార్యదర్శి గుండా మునీందర్ పాత నగేష్, వైశ్య హాస్టల్ అధ్యక్షులు కటకం భూమయ్య వివిధ సంఘాల అధ్యక్ష కార్యదర్శులు అభినందనలు తెలియజేశారు.

# ఉచిత అంబలి కేంద్రం ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం నాగేపల్లిలోని ఎక్స్ రోడ్డు వద్ద ఉచిత అంబలి కేంద్రం ను నాగేపల్లి తాజా మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు యాదవ్ ప్రారంభించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడప మహేష్ తన తల్లిదండ్రులు, వారి కుమారుడు జ్ఞాపకార్థం ఈ అంబలి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాగేపల్లి ఆలయ కమిటీ చైర్మన్ వేగోళపు శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు గద్దల శంకర్, అడప సుధాకర్, నిమ్మల సారయ్య, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## రైతులు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

**- జమ్మికుంట మండల తహశీల్దార్ రమేష్ బాబు**

**సూర్య, జమ్మికుంట రూరల్**

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని జమ్మికుంట మండల తహశీల్దార్ రమేష్ బాబు అన్నారు. కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని వెంకటేశ్వర్లపల్లి గ్రామంలో ఆదివారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తహశీల్దార్ రమేష్ బాబు ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తహశీల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు ఉపయోగిం చుకొని ప్రభుత్వ మద్దతు ధర పొందాలని, నాణ్యమైన సరుకును సెంటర్ కు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాజ్ కుమార్, ఏపీఎం శ్రీనివాస్, సీసీ లు మొగిలి, రంజిత్, సరిత, శ్రీనివాస్, మహిళా సంఘాల నాయకులు భాగ్యలక్ష్మి, కోమల, లక్ష్మీకాంత, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.

## మల్లిఖార్జున స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**సూర్య - మానకొండూర్ :**

మానకొండూర్ మండలంలోని లలితాపూర్ గ్రామంలోని శ్రీ మల్లిఖార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం మల్లన్న పట్నాలు యాదవ సంఘం



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ హాజరై స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.ఆలయ పాలక మండలి అధ్వర్యంలో ఎమ్మెల్యే కు శాలువతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేసి భక్తులకు మల్లన్న కథలు వినిపించారు. ఆలయ ప్రాంగణంలో మహిళలు బోనం వండి స్వామివార్లకు నైవేద్యం సమర్పించారు. పిల్లా పాపలు ,పాడి పంటలు చల్లగా చూడాలని మొక్కులు చెల్లించుకున్నారు.ఈ వేడుకల్లో ఆలయ అధ్యక్షులు నల్లంగి ఐలయ్య, ఉపాధ్యక్షులు మర్రి సదయ్య, జనరల్ సెక్రటరీ మారం ఐలయ్య,కమిటీ సభ్యులు దాడి లింగయ్య, మర్రి లచ్చయ్య, దాడి సంపత్, మర్రి కొమురయ్య, దాడి మల్లయ్య, మధుగాని భూమయ్య,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నందగిరి రవీంద్ర చారి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మర్రి ఓదెలు ,గ్రామస్తులు భక్తులు తదితరులు పాల్గొన్నారు..

## నైనీ ప్రాజెక్టుకు క్లర్కులు అవసరం

**- ఈనెల 24వ తేదీలోగా దరఖాస్తు చేసుకోండి**

**సూర్య, సెంటినరీ కాలనీ**

ఒడిశా రాష్ట్రంలోని అంగుల్ జిల్లాలోని నైని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో పని చేయడానికి సిద్ధంగా ఉన్న క్లర్క్ దరఖాస్తు చేసుకోవాలని యజమాన్యం కోరింది. ఒడిశా రాష్ట్రంలోని అంగుల్లోని నైని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్ట్ లో క్లర్క్ ల అవసరం ఉంది. సిద్ధంగా ఉన్న క్లర్క్ లు ల్ నెల 24వ తేదీ లేదా అంతకు ముందు జీఎం (పర్సనల్), ఐ%డి%ఆర్ పీఎం కార్యాలయానికి ఫార్వార్డ్ చేయడం మంచిది, వాటిని అడ్మినిస్ట్రేటివ్ ప్రాతిపదికన, ఒడిశాలోని అంగుల్లోని నైని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టుకి బదిలీ చేయడానికి నిర్ణయించారు. అన్ని గనులు/డిపార్ట్మెంట్లలో నోటీసు బోర్డులపై ఈ సర్క్యులర్ ను ప్రదర్శించడం ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని యజమాన్యం కోరింది.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

**సూర్య గంగాధర**

ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొను గోళ్లను వేగవంతం చేయాలని గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్



రెడ్డి, గంగాధర సింగిల్విండో చైర్మన్ దూలం బాలగౌడ్ నిర్వాహకులకు సూచించారు. గంగా ధర మండలం మంగపేట, చర్లపల్లి(ఎన్ ), కొట్ల నర్సింహులపల్లి, నాగిరెడ్డిపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. సంద ర్భంగా మాట్లాడుతూ కేంద్రాలకు ధాన్యం వెల్లువెత్తుతున్న సందర్భంగా రైతులు ఇబ్బంది పడకుండా నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. తేమశాతం వచ్చిన ధాన్యాన్ని వెంట వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన రైతుల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని సూచించారు.రైతులకు అవసరమైన గన్ని బ్యాగులను అందుబాటులో ఉంచాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన తెలిపారు.కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమళ్ళ మనోహర్, సింగిల్ విండో డైరెక్టర్ బెజ్జంకి కళ్యాణ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పెంచాల చందు, దీకొండ మధు, ముచ్చె శంకరయ్య, నాయకులు రామిడి రాజిరెడ్డి, తోట మల్లారెడ్డి, తోట సంధ్య, దాతు అంజి, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ ల రద్దుకై 139వ "మే డే" స్ఫూర్తితో పోరాడుదాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

లేబర్ కోడ్ ల రద్దుకై 139వ "మే డే" స్ఫూర్తితో పోరాడుదామని ఎస్ సి సి డబ్ల్యూ యు (ఐ ఎఫ్ టీ యు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న అన్నారు. ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసిపి-1 సెక్షన్ వద్ద మేడే పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకన్న మాట్లాడుతూ... అధికార మార్పిడికి 77 ఏళ్ల తర్వాత కూడా దేశంలో కార్మిక వర్గానికి ఉద్యోగ భద్రత లేదని, ప్రభుత్వ రంగ పరిశ్రమల్లో పర్మినెంట్ కార్మికులకు బదులుగా కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికులను నియమిస్తున్నారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్కీం వర్కర్లను కార్మికులుగా కూడా గుర్తించడం లేదని అన్నారు. 90 శాతం అసంఘటిత రంగ కార్మికులకు చట్టబద్ధ హక్కులు సౌకర్యాలు లేవని, కార్మిక చట్టాలు అమలులో ఉన్న స్థితిలో సైతం పాలకవర్గ పార్టీలు కార్మిక హక్కులపై ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయన్నారు. నాలుగు లేబర్ కోడ్ లు అమలు అయితే కార్మిక వర్గం చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని, వాటిని వెనక్కి కొట్టాల్సిన అవసరం ఉందని ఈ 139వ మే డే పిలుపులో భాగంగా నాలుగు లేబర్ కోడ్ లు రద్దు అయ్యే వరకు పోరాడాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు.ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్(ఐ ఎఫ్ టీ యు) ఆర్జీ-3 డివిజన్ నాయకులు పి. రమేష్, పి.రాజనర్సు, జి.లింగయ్య, ఎస్.శ్రీనివాస్, శ్రీనివాస్, సంపత్, ఇమామ్, రాజమౌళి, పీరయ్య, హైమద్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## జేఎన్టీయూ లో కొనసాగుతున్న సమ్మె

**సూర్య, సెంటినరీ కాలనీ**

తెలంగాణ రాష్ట్రంలోని 12 విశ్వ విద్యాలయాలలో పని చేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకుల్ని రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ



జేఎన్టీయూహెచ్ మంథని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కాంట్రాక్టు అధ్యాపకులు స్టేట్ కో-ఆర్డినేటర్స్ పిలుపు మేరకు శనివారం నుంచి మొదలైన నిరవధిక సమ్మెను ఆదివారం అయిన కూడా రెండో రోజు కొనసాగింది. ఇందులో భాగంగా వారు మాట్లాడుతూ తాము కోరుతున్న న్యాయబద్ధమైన డిమాండ్ ను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. తాము అన్ని విద్యార్హతలు కలిగి ఉండి, ఎన్నో ఏళ్లుగా కళాశాలలో పని చేస్తున్నామని, మా సేవలను గుర్తించి, మమ్మల్ని రెగ్యులరైజ్ చేయాలని,రెగ్యులరైజ్ ఆలస్యం అయ్యే పక్షంలో ఉద్యోగ భద్రత తో కూడిన బేసిక్, డీఏ, హెచ్ఆర్ఏ, 3 శాతం సంవత్సరపు ఇంక్రిమెంట్ అమలు చేయాలని కోరుతూ ఈ నిరవధిక సమ్మెను కొనసాగించడం జరిగింది.

## క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే సతీమణి.

**సూర్య, పాలకుర్తి.**

పాలకుర్తి అంతర్గా మండలాలకు చెందిన క్రీడాకారులను ప్రోత్సహించే ఉద్దేశంతో రాజన్న క్రికెట్ లీగ్ పోటీలు ఆదివారం



బసంత నగర్ లో ప్రారంభమయ్యాయి. రామగుండం శాసనసభ్యులు మక్కాన్సింగ్ సతీమణి మనాలి ఠాకూర్ క్రికెట్ పోటీలను ప్రారంభించారు. బసంత నగర్ పోలీసులు, మక్కాన్సింగ్ సేవా సమితి సంయుక్తంగా ఈ పోటీలను నిర్వహించాయి. ప్రారంభ పోటీలు అంతర్గాం పాలకుర్తి జట్ల మధ్య జరిగింది. మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులు బయట మనోహర్ రెడ్డి పరుష వేణి,శ్రీనివాస్, ముక్కెర శ్రీనివాస్, దాడి మహేష్ పాత రవీందర్, బోదాసు శంకర్ తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీ క్రియాశీల నాయకులు హాజరయ్యారు. బసంత నగర్ ఎస్సై ఆర్ స్వామి టోర్నమెంట్ విజయవంతం కొరకు అన్ని తానై సమన్వయం చేశారు.

# 22న భూభారతి చట్టంపై అవగాహన.

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని సింగరేణి కమ్యూనిటీ హాల్ లో ఈనెల 22న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తహసిల్దార్ పి.సుమన్ తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిపై పూర్తిగా అవగాహన



కల్పించేందుకు భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని, దీనికిగాను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీఓ సురేష్, తో పాటు రెవెన్యూ అధికారులు హాజరవుతారని ఆయన పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై అవగాహనను రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన పేర్కొన్నారు.

# కన్నుల పండువగా ఈస్టర్ వేడుకలు

**సూర్య-గోదావరిఖని:**
ఏసుక్రీస్తు సమాధి నుంచి బయటికి వచ్చిన సందర్భాన్ని పురస్కరించుకుని ఆదివారం రామగుండం పారిశ్రామిక ప్రాంతంలోని పలు క్రైస్తవ దేవాలయంలో ఈస్టర్ వేడుకలు ఘనంగా జరిగాయి. పట్టణంలోని ప్రఖ్యాతిగాంచిన భారత క్రిస్టియన్ బాపిస్ట చర్చితో పాటు ఇతర మందిరాల్లో సైతం ఈస్టర్ సందర్భంగా క్రైస్తవులు



ప్రత్యేక ప్రార్థనలు చేశారు. భారత క్రిస్టియన్ బాప్టిస్ట్ చర్చిలో జరిగిన వేడుకల్లో ఆ చర్చి పాస్టర్ రెవరెండ్ కె.మేషక్ బైబిల్ లోని లేఖనముల ప్రకారం మూడవ దినమున ప్రభువైన ఏసుక్రీస్తు పునరుత్థానం పొందిన విషయాలను వివరించారు. ఈస్టర్ – కేవలం పండుగ మాత్రమే కాదని, జీవన సందేశమని, ప్రతి విశ్వాసి జీవితానికి దిశానిర్దేశం చేసే జీవన సందేశం అని చెప్పుకొచ్చారు. ఏసుక్రీస్తు మరణాన్ని జయించి తిరిగి లేవడం ఆయనలో ఉన్న దైవశక్తికి నిదర్శనం అని, ఆయనను విశ్వసించిన ప్రతి ఒక్కరికీ మరణానంతర జీవితం ఉంటుందనే గొప్ప నిరీక్షణను ఈస్టర్ కల్పిస్తుందని తెలిపారు.




జీవితంలో ఎలాంటి కష్టాలు,నష్టాలు ఎదురైనా, మరణం చివరి మెట్టు కాదని ఆ తర్వాత పునరుజ్జీవనం ఉంటుందనే నమ్మకాన్ని ఈస్టర్ బోధిస్తుందని, ఈస్టర్ ప్రతి క్రైస్తవునికి తన విశ్వాసాన్ని సమీక్షించుకోవడానికి, దేవుని అపారమైన ప్రేమను, క్షమాపణను ధ్యానించడానికి ఒక చక్కని అవకాశమని రెవరెండ్ మేషక్ వివరించారు. ఈ సందర్భంగా ఏసు పునరుత్థానమును గుర్తుచేసుకుంటూ ఆయా దేవాలయాల్లో ప్రత్యేక గీతాలను ఆలపించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందించిన పూర్వ విద్యార్థులు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్న కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రభుత్వ పాఠశాల పూర్వ విద్యార్థులు. మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో 1997- 98 సంవత్సరంలో చదువుకున్న స్నేహితులలో ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కట్కూరి విష్ణువర్ధన్ రెడ్డి గత పది రోజుల క్రితం అనారోగ్య కారణంతో మృతిచెందగా విషయం తెలుసుకున్న చిన్ననాటి స్నేహితులు మరణించిన స్నేహితుని కుటుంబ%శీ% ఆర్థిక పరిస్థితులను తెలుసుకొని నిరుపేద కుటుంబం కావడంతో సహాయం చేయాలని ఉద్దేశంతో తమవంతుగా కొంత డబ్బు పోగేసి 18 వేల రూపాయలు జమ చేసి వారి కుటుంబ సభ్యులకు అందించారు. గత 27 సంవత్సరాల క్రితం చదువుకున్న స్నేహితుడు మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు. అలాగే గత కొన్ని సంవత్సరాల నుండి వివిధ సేవా కార్యక్రమాలు చేస్తూ మండల ప్రజల మన్ననలను పొందుతున్నారు. ఆర్థిక సహాయం అందించడం పట్ల ఇప్పలపల్లె గ్రామ ప్రజలతో పాటు మండల ప్రజలు పూర్వ విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అలాగే అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంతాల వీరయ్య, ఎంపి రహీం, బంగారి నవీన్, బోడ తిరుపతి, మారుపాక ప్రవీణ్, పైడిపాల రామచంద్ర%శీ%, గరిడే అశోక్, నూనె మొగిలి, అంబాల రాజేందర్, నానవేన సదయ్య,, జక్కిన వేనా రవి, రాచర్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు

### -అర్హులైన టీచర్లచే విద్యాబోధన

### -రామగిరి ఎంఈఓ ఎనగందుల కొమురయ్య

**సూర్య సెంటినరీ కాలనీ**
ప్రభుత్వ పాఠశాలలో సకల సౌకర్యాలు ఉన్నాయని రామగిరి మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్య అన్నారు. రామగిరి మండలం చందనాపూర్ మండల ప్రజా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో శనివారం రాత్రి ప్రధానోపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 'అన్యువల్ డే' ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అర్హులైన ఉపాధ్యాయులచే విద్య బోధన జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజనం, ఇతర సౌకర్యాలు ఉన్నాయన్నారు. గ్రామస్తులందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఆయన కోరారు. ప్రధాన ఉపాధ్యాయులు రాచర్ల శ్రీనివాస్ తన సొంత ఖర్చుతో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారులు సాంస్కృతిక పోటీలు, జరగగా, సందేశాత్మక నాటకాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మ, మాణిక్యమ్మ, మైథిలి, అతిథులుగా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మల్లేశం, ఓదెలు, సి.ఆర్.పి హకీమ్ తో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సమ్మయ్య

**సూర్య హుజురాబాద్**
తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘ రాష్ట్ర కార్య దర్శిగా తునికి సమ్మయ్యను నియమించినట్లు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గజ్జల కాంతం తెలిపారు. అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికై సమ్మయ్య చేసిన కృషిని గుర్తించి ఆయనకు రాష్ట్ర స్థాయి పదవి ఇచ్చినట్లు ఆయన తెలిపారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ శక్తివంచన లేకుండా అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తానని తెలిపారు.

## సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన సుడా చైర్మన్

**సూర్య కరీంనగర్**
రెండవ డివిజన్ విద్యారణ్యపురిలోని రోడ్డు నంబర్ 3 గుంతల మయంగా ఉండడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని స్థానిక తాజా మాజీ కార్పోరేటర్ కాశెట్టి లావణ్య శ్రీనివాస్ తో పాటు కాలనీ ప్రజల విజ్ఞాపన మేరకు 15 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టామని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాశెట్టి శ్రీనివాస్ లావణ్య తో పాటు డివిజన్ స్థానికులు లక్కిరెడ్డి కిరణ్ రెడ్డి, గుండటి శ్రీనివాస్ రెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, స్వామి, తోట రాములు, మూల మధుసూదన్ రెడ్డి, రొండ్ల అశోక్ రెడ్డి, కొట్టె ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## గౌడ కులస్తుల ఆధ్వర్యంలో పోచమ్మ బోనాలు.

### - అలరించిన పూజారుల విన్యాసాలు.

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**
కాల్వ శ్రీరాంపూర్ మండలం లోని గంగారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్యదైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకుని డప్పు చప్పుళ్ల మధ్య శివసత్తుల పూనకాలతో గ్రామ పురవీధుల గుండా ఊరేగింపుగా పోచమ్మ ఆలయం కి చేరుకొని అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. తమ పిల్లా జల్ల సల్లగా ఉండాలని ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు పండాలని అమ్మవారికి నైవేద్యం సమర్పించి వేడుకున్నారు. ఈ సందర్భంగా కార్యక్రమం పూజారుల విన్యాసాలు పలువురిని అలరించాయి. ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం నాయకులు మేడి అశోక్ గౌడ్, పెరుమండ్ల కనకయ్య, తాళ్ల పెల్లి శ్రీనివాస్, మేడి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఏరుకొండ శ్రీనివాస్, మేడి రాయ మల్లు, మేడి సతీష్, గర్వందుల భూమయ్య, పాలకుర్తి పరశురాములుగౌడ్, వీరగోని రమేష్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, మేడి రాజయ్య, ముంజాల శ్రీనివాస్, మేడి దేవేందర్, పూజారులు ఏరుకొండ సమ్మయ్య, ఏరుకొండ కొమురయ్య, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పశ్చిమ బెంగాల్లో రాష్ట్రపతి పాలన విధించాలి

### - ప్రముఖ న్యాయవాది సామాజికవేత్త బెజ్జంకి శ్రీకాంత్

**సూర్య కొత్తపల్లి.....**
పశ్చిమబెంగాల్లో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమత బెనర్జీ శాంతి భద్రతలను కాపాడడంలో పూర్తిగా విఫలమైందని అదేవిధంగా ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తేనే రాష్ట్రం కుదుటపడుతుందని న్యాయవాది సామాజికవేత్త బెజ్జంకి శ్రీకాంత్ అన్నారు. మమతా బెనర్జీ ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ హిందువుల మీద జరుగుతు న్నటువంటి దాడులకి పూర్తిగా బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని అదేవిధంగా రాష్ట్రపతి పరిపాలన విధించడం వల్లనే అక్కడ హిందువులు ఉండగలుగుతారని చెప్పారు. .భారతదేశంలో ఉన్నటువంటి యావత్ హిందువులంతా కూడా పశ్చిమబెంగాల్లో ఉన్నటువంటి హిందువులకి మద్దతుగా ఉంటారని చెప్పారు. ఈ కార్యక్రమం లో ఆయన వెంట నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 22న భూభారతి చట్టంపై అవగాహన.

**సూర్య సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని నాగారం గ్రామంలో గల రైతు వేదికలో ఈనెల 22న భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని తహసీల్దార్ ఎం వాసంతి తెలిపారు. ఈ మేరకు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలే ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిందని దీనిపై పూర్తిగా అవగాహన కల్పించేందుకు మధ్యాహ్నం రెండు గంటలకు నాగారంలోని రైతు వేదికలో భూభారతి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని దీనికిగాను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, మంథని ఆర్డీఓ సురేష్, తో పాటు రెవెన్యూ అధికారులు హాజరవుతారని ఆమె పేర్కొన్నారు. భూ భారతి చట్టంపై అవగాహనను రైతులు, భూ యజమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆమె పేర్కొన్నారు.

## కేంద్ర మంత్రి బండి సంజయ్ కి ఘన స్వాగతం పలికిన బీజేపీ శ్రేణులు

**సూర్య- సుల్తానాబాద్**



పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఓ వివాహ వేడుకలో పాల్గొనేందుకు హైదరాబాద్ నుండి పెద్దపల్లి కి వెళ్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కి సుల్తానాబాద్ పట్టణంలోని పూసల చౌరస్తాలో వద్ద స్థానిక బీజేపీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. బీజేపీ నాయకులు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ పుష్ప గుచ్ఛం అందించి శాలువా , గజమాలతో ఘనంగా సన్మానించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, కామని రాజేంద్ర ప్రసాద్ తో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..

**సూర్య గంభీరావుపేట**
గంభీరావుపేట మండలం లింగన్నపేట జెడ్పిహెచ్ఎస్ లో ఆదివారం 1997-98 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఇక్కడ చదివిన విద్యార్థులు ఒకచోట కలుసుకుని ఒకరినొకరు యోగక్షేమాలు తెలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. చదివిన బడి పరిసరాలను చూసి భావోద్వేగానికి గురయ్యారు. నాడు గురువులు నేర్పిన క్రమశిక్షణ చదువుతూ ఈరోజు మీద స్థాయిలో ఉన్నామని తెలిపారు. ఈ సందర్భంగా తమకు పాఠాలు చెప్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఇప్పటినుండి క్రమం తప్పకుండా ప్రతి సంవత్సరం పూర్వ విద్యార్థుల సమ్మేళ నిర్వహిస్తామని అన్నారు.

## హాకీ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులకు సన్మానం

**సూర్య హుజురాబాద్**
హుజురాబాద్ హాకీ క్లబ్ నూతన అధ్యక్షుడు తోట రాజేంద్ర ప్రసాద్, కార్యదర్శి బొడిగె తిరుపతి లను ఆదివారం హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో హాకీ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. వీరితో పాటు హాకీ క్లబ్ జిల్లా ఉపాధ్యక్షుడు బండ శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు కొలిపాక శ్రీనివాస్, మాజీ సెక్రటరీ ఉమా మహేశ్వర్, లారీ అసోసియేషన్ గౌరవ సలహాదారునిగా ఎన్నికైన ఎండి. సజ్జు లను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ లో గత 60 సంవత్సరాలుగా హాకీ కి హుజురాబాద్ పెట్టింది పేరు అని అన్నారు. ఎంతో మంది క్రీడాకారులు రాజకీయంగా, ఉద్యోగంలో ఈ హాకీ నుండి స్థిరపడిన వారు ఉన్నారని అన్నారు. రాబోయే తరాలకు కూడా హాకీని పరిచయం చేసి వారిని అభివృద్ధిలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో హాకీ క్లబ్ ఉపాధ్యక్షులు భూసారపు శంకర్, వేముల రవి కుమార్, ఆరెల్లి రమేష్, ఎండి. యూసుఫ్, సహాయ కార్యదర్శి సాదుల శ్యాం, సిహెచ్ రాజు, రాజేష్, కే. రాజేష్, ఎస్. విక్రమ్, ఏం. విక్రమ్, సాంబరాజు, పరబ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలోని ఫైర్ స్టేషన్‌లో ఆదివారం అగ్నిమాపక వారోత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీవాసులకు అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు వహించాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీడింగ్ ఫైర్ మాన్ బి రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ 1944 ఏప్రిల్ 14వ తేదీన ముంబై విక్టోరియా డాక్టర్లు ఒక నౌకకు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది ప్రాణాలు






కోల్పోయారని, వారి స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా వేములవాడ పట్టణంలోని ప్రైవేటు ప్రభుత్వ పాఠశాలలు, అపార్ట్మెంట్స్, గ్యాస్ గోడౌన్స్, ఫంక్షన్ హాల్స్, ఇండస్ట్రియల్ ఏరియాస్, తోపాటు పలు ప్రధాన కూడళ్లలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించి స్థానిక ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించమని తెలియజేశారు. అలాగే కేవలం అగ్ని ప్రమాద సమయాల్లోనే కాకుండా రోడ్డు ప్రమాదాలు రైలు ప్రమాదాలు భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయాలలో కూడా సిద్ధంగా ఉండి ప్రాణ నష్టం జరగకుండా చూడటమే అగ్నిమాపక దళ ప్రధాన కర్తవ్యం అన్నారు. ప్రమాదాలు సంభవించినప్పుడు గాబరా పడి మనస్థైర్యం కోల్పోకుండా జాగ్రత్తతో వ్యవహరించాలని వెంటనే మీకు దగ్గరలోని అగ్నిమాపక కేంద్రంకు సమాచారం అందించాలని వారు సూచించారు. అనంతరం లీడింగ్ ఫైర్ మాన్ అగ్నిమాపక సిబ్బందిని వారి పనితీరును అభినందించారు. పలువురు కాలనీవాసులు అగ్నిమాపక సిబ్బంది సేవలు అభినందనీయమని, అగ్ని మాపక అధికారులను, సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లీడింగ్ ఫైర్ మెన్ సాయిలు, ఫైర్ మెన్స్ శంకర్ శేఖర్ ఉపేందర్ రావు ప్రేమ్చంద్ మహేష్ భాస్కర్, కే చంద్రశేఖర్ దుర్గరాజ్, హోంగార్డ్స్ జీవన్ రెడ్డి షాదుల్లా, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## గుట్ట మల్లికార్జున స్వామి ఆలయ నూతన కార్యవర్గం ఎన్నిక

**- చైర్మన్‌గా బినమైన బాలరాజ్ యాదవ్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం కొత్తపల్లి యాదవ సంఘం గుట్ట మల్లికార్జున స్వామి, చౌడాలమ్మ, దుర్గమ్మ ఆలయాల నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా బినమైన బాలరాజు యాదవ్ వైస్ చైర్మన్‌గా వర్కుటీ మల్లేశం యాదవ్, క్యాషియర్‌గా శెట్టి దేవ మల్లయ్య, కార్యదర్శిగా మాడుగుల స్వామి, ఉప కార్యదర్శిగా జిల స్వామి, సలహాదారుడిగా చిలుక శ్రీనివాస్,సభ్యులుగా గొడుగు లింగయ్య, పొన్నమేని మహేష్, గొండ్యాల మహేష్, పోసాని దేవయ్య, పెద్దమ్మ కాడ, ఎల్లం పెద్దమ్మ, కాడి రాములు, మాడుగుల చంద్రయ్య, నాయిని శ్రీను, ఎలుక రాజు, గొడుగు రాజు, పూల మెల్లి, ముత్యాలు గొడుగు చినరాజు, మాడుగుల రాజశేఖర్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గాన్ని యాదవ సంఘ సభ్యులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.

## శ్రీ రేణుక మాత ఆలయ నిర్మాణానికి భూమి పూజ

**సూర్య, ఇల్లంతకుంట**

మండలంలోని సోమారం పేట గ్రామంలో శ్రీ రేణు క ఎల్లమ్మ మాత భూమి పూజ మాజీ ఎంపిపి వూట్కూరి వెంకటరమణా రెడ్డి కార్యక్రమాన్ని నిర్వహించి పనులను ప్రారం భించారు.గ్రామ గౌడ సంఘంఅధ్యక్షులు, సభ్యులు కలిసి భూమి పూజ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూశ్రీ రేణుకా మాత ఆలయం త్వరితగతిన పూర్తయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురేందర్ రెడ్డి, గ్రామ గౌడ సంఘం సభ్యులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో అగ్నిమాపక అవగాహన ర్యాలీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సిరిసిల్ల ఫైర్ స్టేషన్ ఆఫీసర్ నరేందర్ సూచించారు.అగ్నిమాపక వారోత్సవాలను పురస్కరించుకొని సిరిసిల్ల ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో పట్టణంలో అవగాహన ర్యాలీ చేపట్టారు.సిరిసిల్ల గాంధీ చౌక్ నుండి అంబేద్కర్ నేతన్న చౌరస్తా వరకు ర్యాలీ సాగింది.అనంతరం అగ్నిమాపక సిబ్బందిచే నీటి విన్యాసాలు చేప ట్టారు.అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఫైర్ సిబ్బంది ఏవిధంగా మంట లను ఆర్పుతారో నీటిని ఏ విధంగా మంటలపై పోస్తారో వివరించారు. అనంతరం ఫైర్ ఆఫీసర్ నరేందర్ మాట్లాడుతూ ప్రభుత్వ,ప్రైవేటు సంస్థలు, ఫ్యాక్టరీలలో అగ్ని ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు చర్యలు చేప ట్టాలని తద్వారా ఆస్తి నష్టం జరగకుండా నివారించవచ్చని అన్నారు.ప్రతి దుకాణ యజమాని ఫైర్ సేఫ్టీని వినియోగించాలని సూచించారు.ఈ కార్య క్రమంలో డాక్టర్లు రమణారావు,గూడూరి రవీందర్,లీడింగ్ ఫైర్ మాన్ టి.నరసింహాచారి,డ్రైవర్ ఆపరేటర్స్ గణేష్, అనిల్ కుమార్,ఫైర్ మెన్లు సాగర్ రెడ్డి,నాగరాజు, ప్రవీణ్ కుమార్,సాబీర్,సాయి కిరణ్, శశిధర్,శివాజీ, శివకుమార్,హోంగార్డులు హరీష్,ఆఫీజ్‌లు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన నూతన వధువరులు

**సూర్య బోయినపల్లి**

మాజీ రాజ్యసభ సభ్యులు జోగిని పల్లి సంతోష్ కుమార్ ప్రారంభిం చిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు రాజన్న సిరిసిల్ల జిల్లా మనువడ గ్రామంలో వారి ఇంటి ఆవరణలో మొక్కలు నాటిన నూతన వధూవరులు కట్ట విష్ణువర్ధన్,స్వాతి దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ హరిత సేనలో పాల్గొని మొక్కలు నాటడం చాలా సంతోషంగా ఉందని ఇలానే తమరు కూడా మొక్కలు నాటి పర్యావరనికి పాటు పడాలని కోరుకుంటున్నాం.

## కేంద్ర మంత్రి బండికి స్వాగతం పలికిన బిజెపి నాయకులు

**సూర్య జూలపల్లి**

పెద్దపల్లి నుండి చొప్పదండికి వెళ్తున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ఆదివారం జూలపల్లి మండల కేంద్రంలో స్థానిక బిజెపి నాయకులు స్వాగతించి శాలువాలతో సన్మానిం చారు.ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు ప్రతి కార్యకర్త సైనికులవలె పనిచేసి పార్టీ అభ్య ర్థుల గెలుపుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు అమరగాని ప్రదీప్ కుమార్,గుమ్మడి శంకరయ్య,మేరుగు కనకయ్య,అనంతుల రమేష్,దొడ్ల రాజయ్య,అమరగాని కుమార్, ఎల్లేశం, న్యాతరి ఆశిష్,పెసరు రాజు,రాయమల్లు ఉమేష్ తదితరులు ఉన్నారు

## యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా పెగడ రమేష్ యాదవ్

**సూర్య - పెద్దపల్లి రూరల్**

యాదవ కుల పోరాట సమితి రాష్ట్ర యూత్ అధ్యక్షుడు పెద్ద పెల్లి జిల్లా పెద్ద పెల్లి మండలం పెద్దకల్వల గ్రామానికి చెందిన పెగడ రమేష్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. శనివారం హైదరాబాదులో జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం పెగడ రమేష్ యాదవ్ మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర నాయకులు నాపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా యాదవ హక్కుల కోసం పోరాడుతానని అన్నారు. ప్రతి జిల్లా తిరుగుతూ యాదవుల హక్కుల కోసం పోరాడుతానని అనునిత్యం యాదవ్ జాతి కోసం తపన పడతానని యాదవ జాతికి ఎలాం టి ఆపద ఉన్న అందుబాటులో ఉంటానని తెలిపారు. పెద్దపెల్లి జిల్లా వాసు లైన పెగడ రమేష్ యాదవ్‌కి రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా అవకాశం వచ్చి నందుకు పెద్దపల్లి జిల్లా యాదవులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య, దూది మెట్ల బాలరాజు యాదవ్, అనూష యాదవ్, కృష్ణ కాంత్ యాదవ్, అన్వేష్ యాదవ్,శ్రావణ్ యాదవ్, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల 27న పరీక్షలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వ శ్రీరాంపూర్ మండలం మల్యాల మోడల్ స్కూల్ ప్రవేశాలకు ఈనెల 27న పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు. ఆన్ లైన్‌లో అప్లై చేసుకున్న విద్యార్థులు 6వ తరగతికి 27న ఉదయం 10 గంటల నుండి 12 గంటల వరకు, ఏడవ తరగతి నుండి పదవ తరగతి వరకు మధ్యాహ్నం రెండు నుండి నాలుగు గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. అప్లై చేసుకున్న విద్యార్థులు ఈనెల 21 నుండి హాల్ టికెట్స్ ఆన్ లైన్ అందుబాటులో ఉన్నాయని, వాటిని డౌన్లోడ్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ సత్యనారాయణ తెలిపారు.

## ధర్మారం ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య ధర్మారం**

ధర్మారం మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతి కొరకు, మిగిలి ఉన్న 7వ తరగతి నుండి 10వ తరగతి వరకు గల పాఠశాల ప్రవేశాలకు సంబందించి ప్రవేశ పరీక్ష ఈ నెల 27 వ తేదీ ఆదివా రం ఉంటుందని ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు. ధర్మారం ఆదర్శ పాఠశాల ప్రవేశం కోసం ఆన్లైన్‌లో అప్లై చేసిన విద్యార్థులు అందరూ telnaganams.cgg.gov.in గవర్నమెంట్ వెబ్ సైట్ ద్వారా 21వ తేదీ సోమవారం నుండి హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకోవాలని ఆదర్శ పాఠ శాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి తెలిపారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకలకు సిద్ధం కండి

**- చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**సూర్య రామడుగు**



ఈ నెల 27న వరంగల్ లోజరగనున్న బిఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆధ్వర్యంలో చేపట్టనున్న చలో వరంగల్ రజతోత్సవం వేడుకలకు పార్టీ కార్యకర్తలు అందరూ సిద్ధం కావాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ పిలుపునిచ్చారు.ఆదివారం ఆయన సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఎన్నికలలో ఇచ్చిన వాగ్దానాలన్నీ అమలుపరచటంలో విఫలమైందని అన్నారు. రైతులకు రుణమాఫీ రైతు భరోసా కొత్త రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం విఫలమైందని దుయ్యబట్టారు. వరంగల్లో జరగనున్న రజతోత్సవ వేడుకలకు చొప్పదండి నియోజకవర్గం లోని అన్ని గ్రామాల నుండి రైతులు మహిళలు యువకులు పెద్ద ఎత్తున వరంగల్ కు తరలివచ్చి కెసిఆర్ సభను విజయవంతం చేయాలని సుంకే రవిశంకర్ పిలుపునిచ్చారు. చొప్పదండి నియోజకవర్గంలోని చొప్పదండి, రామడుగు, గంగాధర, కొడిమ్యాల, మల్యాల, బోయిన్పల్లి మండలాలలోని అన్ని గ్రామాలలో చలో వరంగల్ పేరిట మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ గోడ రాతలను ప్రచారం పూర్తి చేయించారు.

## అంగన్ వాడీ సమస్యలు పరిష్కరించాలి

**- నందూరి కరుణకుమారి**

**సూర్య, వేములవాడ**



వేములవాడలోని గుమ్మి పుల్లయ్య భవన్లో ఆదివారం అంగన్వాడీ టీచర్స్-ఆయాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందూరి కరుణకుమారి ఆధ్వర్యంలో అంగన్వాడీల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో ఐసీడీఎస్ 50 సంవత్సరాలుగా సేవలందిస్తోందని, గర్భిణీ స్త్రీలకు,చిన్న పిల్లలకు, పోషకాహారం, విద్యను అందిస్తున్నారని, కానీ వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించడం లేదని, గత బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో 22 రోజులు సమ్మె చేస్తే చర్చలకు పిలిచి వేతనాలు పెంచుతామన్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విదంగా 18 వేల రూపాయలు వేతనం అమలు చేయాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచరుకు 2 లక్షలు,ఆయాకు ఒక లక్ష ఇవ్వాలని,కానీ ఇప్పటి వరకు రిటైర్ ఐన వారికి ఎలాంటి బెనిఫిట్స్ అందించలేదని అన్నారు. ఈఎస్ఐ, పీ ఎఫ్ సౌకర్యాలు కల్పించాలని, అద్దె భవనాలు కాకుండా, ప్రభుత్వం భవనాలు నిర్మించాలని,వేసవి సెలవులు ఇవ్వాలని,సమ్మె కాలం డబ్బులు వేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ సమావేశానికి చొప్పరి అంజలి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు, కొమిరె మంజుల, అనసూర్య,అల్లే కవిత, సుంకపాక పుష్ప, అయేషా, నశ్రీన్, మండల ప్రధాన కార్యదర్శి ఏ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలను పరిష్కరించాలి

**- కొత్తపల్లి మాజీ ఉప సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి**

**సూర్య కొత్తపల్లి**



తెలంగాణ రాష్ట్రంలో ప్రజా సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని కొత్తపల్లి మాజీ సర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అనేకమైన హామీలు ఇచ్చినది అని తక్షణమే ఆ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేసి ప్రజలకు న్యాయం జరిగే విధంగా పనిచేయాలని కోరారు.

## మహిళల స్వయం ఉపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత

**- ఎమ్మెల్యే విజయరమణ రావు**

**సూర్య ఎలిగేడు**

మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం చేయూత నందిస్తూ ప్రోత్సహి స్తుందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఎలిగేడు మండలం దూళికట్టలో ఇందిరమ్మ మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి కుట్టు, స్కూల్ డ్రెస్‌ల టైలరింగ్ కేంద్రాన్ని ఆదివారం స్థానిక నాయకులతో, మహిళలతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని పట్టించుకోలేదని మహిళలను కోటీశ్వరులుగా చేయాలనే ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు. ఇందులో భాగంగానే స్కూల్ డ్రెస్‌లను మహిళా సంఘాలకు అప్పగించడం జరిగిందని తెలిపారు. రాబోయే కాలంలో మరిన్ని పథకాలను ప్రవేశపె డతామని తెలిపారు. మహిళా సంఘాల ద్వారా బస్సులను కొను గోలు చేసి ఆర్టీసీకి అద్దెకు నడి పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.